



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 65 | బుధవారం 22 - 10 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 65 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 WEDNESDAY OCTOBER 2025 PAGES : 8 Rs :2-00


# ఘనంగా నిరవహిస్తున్న పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమములు...



**ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ శ్రీ వి.వినోద్ కుమార్, ఎస్పీ బి.ఉమామహేశ్వర్, శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు**

రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 21 : మంగళవారం అక్టోబర్ 21 ని పురస్కరించుకొని పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "స్మృతి పెరేడ్" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు లు అతిధులుగా పాల్గొన్నారు. అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్ పెరేడ్ కామెండర్ గా వ్యవహరిస్తూ ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించి పోలీస్ వాయిద్యాలతో "స్మృతి పేరేడ్" ను నిర్వహించినారు. అమరులైన పోలీస్ వారి వివరాలతో కూడిన "షహీద్ పుస్తక్ టోలి" ని ఆర్.ఎస్.ఐ కే.సుధాకర్ ధీరే చల్ లో వచ్చి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు, పుస్తక్ టోలిని జిల్లా కలెక్టర్ ఎస్పీ కి అందజేశారు. తదుపరి ఎస్పీ పుస్తక్ టోలిని ఏఆర్ డిఎస్పి విజయసారధికి అందజేశారు. "షహీద్ పుస్తక్ టోలి" లో వున్న అమర వీరుల యొక్క పేర్లను ఏఆర్ డిఎస్పి చదివి వినిపించారు. జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీ లు జి.రామాంజనేయులు, ఎం.డి.మోయిన్, ఏ.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారథి, బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా లు పోలీసు అమర వీరుల స్థూపం వద్దకు చేరుకుని అంకితభావంతో సేవలందిస్తూ ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగధనులందరికీ పుష్ప గుచ్చాలతో ఘన నివాళులు అర్పించారు. వీరితోపాటు అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ధైర్య సాహసాలతో ప్రజా సేవ చేస్తూ అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాసిన పోలీస్ వీరులను స్మరించుకుంటూ అతిథులు, సభికులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎస్పీ మాట్లాడుతూ 1959వ సంవత్సరం, అక్టోబర్ 21వ తేదీన దేశ భద్రత కోసం పదిమంది సీఆర్పీఎఫ్ పోలీసులు భారత్, చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ ఆక్సాయ్‌చిన్ వద్ద విధులు నిర్వహిస్తుండగా, భారీ సంఖ్యలో చైనా సైనికులు భారత్ సరిహద్దుల్లోకి చొరబడి ఒక్కసారిగా మన సీఆర్పీఎఫ్ పోలీసులపై విరుచుకుపడ్డారన్నారు. సంఖ్యా బలం తక్కువగా ఉన్నప్పటికీ ఆత్మస్థైర్యంతో చైనా సైనికులను ఎదిరిస్తూ, చివరి రక్తం బొట్టు వరకు పోరాడి దేశం కోసం అసువులు బాసరన్నారు. ఈ ఘటనను పురస్కరించుకుని ప్రతీ ఏటా అక్టోబర్ 21వ తేదీ పోలీసుల అమర వీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా మావోయిస్టులు, ఉగ్రవాదులు, తదితర అసాంఘిక శక్తులతో పాటు విధి నిర్వహణలో భాగంగా అల్లర్లు, అలజడుల్లో కీలక విధులు నిర్వర్తించి ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ నివాళులు అర్పించేందుకు స్మృతి పరేడ్ నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తామని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖలతో పోలిస్తే పోలీసు శాఖ విధులు ఎంతో భిన్నంగా ఉంటాయన్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా, ఎండ, వాన లెక్కచేయకుండా, శాంతి, భద్రతలు, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం 24/7 నిరంతరంగా సేవలందించేది పోలీసు వ్యవస్థ మాత్రమేనన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో, పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ ప్రత్యేక కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలు పండుగలు కుటుంబంతో కలిసి ఆనందంగా జరుపుకుంటున్న తరుణంలో, పోలీసులు మాత్రం ఆ ప్రజలకే భద్రత కల్పిస్తూ, తమ విధుల్లో నిమగ్నమై ఉంటారన్నారు. ఎలాంటి వాతావరణం అయినా, హోంగార్డ్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ త్యాగానికి కూడా సిద్ధంగా ఉంటారన్నారు. గత ఏడాది దేశవ్యాప్తంగా అనగా 01.09.2024 నుండి 31.08.2025 వరకు మొత్తం 191 మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేశారన్నారు. వారిలో 5 గురు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు ఉన్నారన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో కీలకమైన పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశంగా ప్రతీ ఏటా విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే పోలీసు అమర వీరుల వారోత్సవాలు ఈనెల 21 నుండి 31 వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల పరిధుల్లో నిర్వహించనున్నామన్నారు.

2వ పేజీలో

# పెట్టుబడులకు రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది: సీఎం చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నాయన్న నమ్మకంతోనే గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడులకు రక్షణ ఉంటేనే పారిశ్రామికవేత్తలు వస్తారని, తద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ మైదానంలో మంగళవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు.

**గూగుల్ రాకకు అదే కారణం**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి పూర్తి భద్రత ఉంటుందన్న భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ముఖ్యమంత్రి అన్నారు. "శాంతిభద్రతలు అనే పునాదిపైనే అభివృద్ధి, సంక్షేమం ఆధారపడి ఉంటాయి. సమాజంలో అశాంతి, అలజడి ఉంటే ఏ ఒక్క పరిశ్రమా రాష్ట్రం వైపు చూడదు. అందుకే శాంతిభద్రతల విషయంలో నేను ఎప్పుడూ కఠినంగా ఉంటాను. ఆ నమ్మకంతోనే విశాఖపట్నంలో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటి. ఇలాంటివి మరిన్ని రావాలంటే పోలీస్ వ్యవస్థ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి" అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణిచివేయడంలో ఏపీ పోలీసులది ప్రత్యేక గుర్తింపు అని ప్రశంసించారు.

**పోలీసులది ఉద్యోగం కాదు.. నిస్వార్థ సేవ**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. "1959 అక్టోబర్ 21న లఢఖ్‌లో చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి 10 మంది జవాన్లు ప్రాణత్యాగం చేశారు. వారి స్ఫూర్తితోనే ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నాం. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 192 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న పోలీసులు చేసేది కేవలం ఉద్యోగం కాదు, అదొక నిస్వార్థ సేవ. వారి త్యాగాలను స్మరించుకుంటూ స్ఫూర్తి పొందాలి" అని అన్నారు.

**రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు**

సమాజంలో నేరాల స్వరూపం మారుతోందని, ముఖ్యంగా రాజకీయ ముసుగులో కొత్త తరహా నేరగాళ్లు పుట్టుకొస్తున్నారని చంద్రబాబు హెచ్చరించారు. "సమాజంలో అశాంతి సృష్టించి లబ్ధి పొందడమే లక్ష్యంగా కొందరు పనిచేస్తున్నారు. వీళ్లు సాధారణ నేరగాళ్ల కంటే ప్రమాదకరం. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం, జీడీ నెల్లూరులో అంబేద్కర్ విగ్రహ దహనం వంటి ఘటనల్లో వాస్తవాలను దాచిపెట్టి, మత ఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నించారు. సీసీ కెమెరాల వల్ల నిజాలు బయటపడ్డాయి. కల్తీ మద్యం విషయంలోనూ ఇలాగే దుష్ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా సాగే వ్యక్తిత్వ హననం, అసత్య ప్రచారాలు పోలీసులకు పెను సవాలుగా మారాయని పేర్కొన్నారు.


**పోలీసు కుటుంబాలకు ప్రభుత్వ అండ**

పోలీసుల సంక్షేమానికి, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "పోలీసుల గౌరవం పెంచడంతో పాటు వారి కుటుంబ సంక్షేమ బాధ్యత మాది. పోలీసుల వైద్య సేవల కోసం 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు చేయాలని నిర్ణయించాం. పోలీసులకు ఒక సరెండర్ లీవ్‌ను రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిచేశాం. శాఖాపరమైన పదోన్నతులు కూడా సకాలంలో అందిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 6 వేల పోలీసు ఉద్యోగాలకు త్వరలో పోస్టింగ్‌లు: మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భర్తీ చేసిన 6 వేల పోలీసు ఉద్యోగాలకు త్వరలోనే పోస్టింగులు ఇవ్వనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో పోలీసు నియామకాల ఆవశ్యకత ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు.గత ఐదేళ్ల పాలనలో పోలీసు శాఖలో నియామకాలు చేపట్టలేదని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేసిందని, వీరికి త్వరలోనే నియామక పత్రాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అనేక పోలీస్ స్టేషన్లు, క్వార్టర్ల పరిస్థితి బాగోలేదని మంత్రి అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. వాటి అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని స్పష్టం చేశారు. పోలీసులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చారు. అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ డీఏ మంజూరు చేశామని గుర్తుచేశారు. అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడుతూ, వారి సేవలను స్మరించుకున్నారు.



## భీమవరం డీఎస్పీపై పవన్ కల్యాణ్ సీరియస్..

# నివేదిక ఇవ్వాలని ఎస్పీకి ఆదేశం

- భీమవరం డీఎస్పీ జయసూర్యపై పవన్‌కు ఫిర్యాదులు
- పేకాట శిబిరాలు, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలు
- పశ్చిమ గోదావరి ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన పవన్ కల్యాణ్

అమరావతి: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారశైలిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. డీఎస్పీపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి, సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా ఎస్పీని ఆయన ఆదేశించారు.భీమవరం డీఎస్పీ పరిధిలో పేకాట శిబిరాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, ఆయన నేరుగా సివిల్ వివాదాల్లో తలదూరుస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి పలు ఫిర్యాదులు అందాయి. కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తూ, క్షేత్రస్థాయిలో కూటమి నేతల పేర్లను వాడుకుంటున్నారన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఈ ఫిర్యాదుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న పవన్ కల్యాణ్ నేరుగా

పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు.తన దృష్టికి వచ్చిన అంశాలను ప్రస్తావిస్తూ, డీఎస్పీ జయసూర్య పనితీరుపై నివేదిక పంపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ స్థాయి అధికారి అసాంఘిక కార్యకలాపాలకు అండగా నిలవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు సివిల్ వివాదాల జోలికి వెళ్లకుండా చూడాలని, ఇలాంటి చర్యలను కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ప్రజలందరినీ సమానంగా చూస్తూ శాంతిభద్రతలను కాపాడాలని దిశానిర్దేశం చేశారు.అంతేకాకుండా, భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణల విషయాన్ని రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, డీజీపీ దృష్టికి కూడా తీసుకెళ్లాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు.

# ఆస్ట్రేలియా పర్యటనలో నారా లోకేశ్ చొరవ ఏపీ ఆక్వా రైతులకు భారీ ఊరట

అమరావతి: అమెరికా విధించిన భారీ సుంకాలతో తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు భారీ ఊరట లభించింది. భారత రొయ్యల దిగుమతికి ఆస్ట్రేలియా ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ కీలక నిర్ణయం తీసుకుంది. చాలాకాలంగా వైట్ స్పాట్ వైరస్ కారణంగా మన రొయ్యలపై ఉన్న అడ్డంకులు ఈ నిర్ణయంతో తొలగిపోయాయి. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ శుభవార్తను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.ఈ పరిణామంపై లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "భారత రొయ్యల దిగుమతికి తొలిసారిగా ఆమోదం లభించింది. ఇందుకు విశేషంగా కృషి చేసిన భారత, ఆస్ట్రేలియా ప్రభుత్వాలకు మా ప్రగాఢ కృతజ్ఞతలు" అని ఆయన తెలిపారు. కేవలం ఒకే మార్కెట్‌పై ఆధారపడకుండా, నూతన మార్కెట్లను అన్వేషించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.తన పర్యటనలో భాగంగా, సముద్ర ఉత్పత్తుల వాణిజ్యంపై ఆస్ట్రేలియాతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు లోకేశ్ చర్చలు జరుపుతున్నారు. సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా సీఈఓ వెరోనికా పాపకోస్టా, ఎంగేజ్‌మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్హెర్‌లతో ఆయన సమావేశమయ్యారు. సుస్థిర ఆక్వాకల్చర్, వాణిజ్య అవకాశాలపై వారితో చర్చించారు. "భారత సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో 60 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది.

# బాపట్ల జిల్లా కేంద్రంలో కోతుల బీభత్సం

## మహిళలపై దాడి యత్నం!

### మహిళను రక్షించబోయి మూగవ్యక్తి గాయపాటు – మున్సిపల్ అధికారులు నిద్రలోనేనా?




రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 21 : బాపట్ల జిలా కేంద్రంకు రక్షణ లేకుండా కోతుల, కుక్కల బీభత్సానికి బలి అవుతోంది. పట్టణంలోని విజయలక్ష్మి పురం, ఇస్లాంపేట, వింజమూరు వారి తోట, మాయాబజార్ ప్రాంతాల్లో కోతుల మూకలు నిత్యం వీధుల్లో విర్రవీగుతున్నాయి. మహిళలు, పిల్లలు బయటకు రావడానికే భయపడుతున్నారు. మంగళవారం స్థానిక ఇస్లాంపేట చిన్న మసీదు వద్ద భారీగా కోతుల సమూహం ఒక్కసారిగా మహిళలపై దాడి చేయడానికి యత్నించాయి. ఆ సమయంలో ఆ మహిళను రక్షించడానికి ముందుకు వచ్చిన ఒక మూగవ్యక్తి తీవ్రంగా గాయపడి స్థానిక ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఒక్క



ఘటనే కాదు గత కొన్నినెలలుగా కోతులు, కుక్కలు పురవీధుల్లో స్వైర విహారం చేస్తూ ప్రజలను తీవ్రంగా ఇబ్బందికి గురిచేస్తున్నా మున్సిపల్ అధికారులకు మాత్రం కనీసం చీమకుట్టినట్టుగా కూడా లేదని, "ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ అధికారుల నుండి స్పందన లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గృహిణులు బట్టలు బయట ఆరవేయడం కూడా ప్రమాదకరంగా మారింద0టూ స్థానిక మహిళలు



మండిపడుతున్నారు. కోతులు కుక్కల నుండి ప్రజల భద్రత చూసేది ఎవరు? పురపాలకసంఘం అధికారులు జీతాలు తీసుకునేది కేవలం కుర్చీలలో కుర్చోవట0 కోసం మాత్రమేనా?" అని. ప్రజలు స్పష్టంగా ప్రశ్నిస్తున్నారు. కోతుల గుంపులు, కుక్కలు, రోడ్లపై స్వైర విహారం చేస్తూ జిల్లా కేంద్రం మొత్తం జంతువుల 'జూ' లా మారిందని పురపాలకసంఘం అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులకు చేమిటివాని చెవిలో శ0ఖం






పూరింనట్లేనని ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇప్పటికైనా కోతుల, కుక్కల నుండి సంరక్షణా చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదని" మున్సిపల్ కమీషనర్‌ను స్థానికులు హెచ్చరిస్తూ చెబుతున్నారు.

## ఘనంగా నిరవహిస్తున్న పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమములు...



(మొదటి పేజీ తరువాయి)

**అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినం**

**అక్టోబర్ 22 నుండి 30 వరకు అమరుల గ్రామ సందర్శన:**
పోలీసు అమరుల స్వగ్రామాలు/పట్టణాలు సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం. అమరులు చదివిన పాఠశాలల్లో వారి ఫోటోలు ఏర్పాటు చేయాలని సూచించడం. గ్రామంలోని రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు అమరుల పేర్లు పెట్టేలా గ్రామస్తులకు అవగాహన కల్పించడం.

**అక్టోబర్ 24 నుండి 27 వరకు చర్చా వేదికలు, వక్తృత్వపు పోటీలు:**
పాఠశాల, కళాశాల విద్యార్థులకు "సైబర్ క్రైమ్ నియంత్రణలో యువత యొక్క పాత్ర" అనే అంశంపై పోటీలు.
పోలీసు సిబ్బందికి, వారి పిల్లలకు "పర్యావరణ పరిరక్షణలో పోలీసులు యొక్క చర్య" అనే అంశంపై పోటీలు నిర్వహణ.

**అక్టోబర్ 26న: పోలీసు త్యాగాలు, పరాక్రమాల చిత్రాల ప్రదర్శన:**
పోలీసుల త్యాగం, పరాక్రమం తెలియజేసే 'పోలీసు బ్రేవరీస్' చిత్రాలను జిల్లా వ్యాప్తంగా సినిమా హాళ్లు మరియు స్థానిక కేబుల్ టీవీలలో ప్రదర్శించడం.

అక్టోబర్ 26 నుండి 27 వరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు:
పోలీసు హెడ్ క్వార్టర్స్‌తో పాటు సబ్ డివిజన్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్ల స్థాయిలో ఓపెన్ హౌస్ నిర్వహణ. పోలీసులు నిత్యం ఉపయోగించే ఆయుధాలు, సాధనాలు, పరికరాలను ప్రదర్శించి



ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించడం. పోలీసు స్టేషన్ల రికార్డుల నిర్వహణ గురించి వివరించడం.

**అక్టోబర్ 28న: వైద్య శిబిరాలు, రక్తదానాలు:**
జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసు స్టేషన్ల పరిధుల్లో వైద్య శిబిరాలు, రక్తదానాల కార్యక్రమాలు నిర్వహించడం.

**అక్టోబర్ 29న సెమినార్లు, సాంస్కృతిక కార్యక్రమాలు:**
పోలీసుల త్యాగాల పై సెమినార్లు/ ఉపన్యాసాలు నిర్వహణ. పోలీసుల సేవలు, విధులు, త్యాగాలు గురించి నాటికలు మరియు పాటల రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ.

అక్టోబర్ 30న పోలీసు అమరుల కుటుంబాల సన్మానం: పోలీసు అమరుల కుటుంబాల్లోని ప్రత్యేక సాధకులను గుర్తించి, వారిని సన్మానించడం మరియు వారి సేవలను ప్రశంసించడం.

**అక్టోబర్ 31న: సమైక్యతా దినం మరియు ముగింపు కార్యక్రమాలు:**
ప్రజల సహకారంతో జిల్లా వ్యాప్తంగా సమైక్యతా దినం పాటించడం. ఉదయం యూనిట్ రన్, సాయంత్రం క్యాండిల్ ర్యాలీతో పోలీసు అమర వీరుల వారోత్సవాలు ముగియనున్నాయి.

జిల్లా ప్రజలు, విద్యార్థులు ఈ వారోత్సవాలలో పాల్గొని, పోలీసు అమరుల సేవలను స్మరించుకోవాలని, వారి త్యాగాలు, సాహసాలు అందరికి స్ఫూర్తిగా, మార్గదర్శికంగా నిలవాలన్నారు. పోలీసుల అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈరోజు దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ వీరుల త్యాగాలను స్మరించుకునే రోజని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన, దేశమంతా పోలీస్ స్మారక దినోత్సవంగా జరుపుకుంటూ, ఆ వీరులను మాత్రమే కాకుండా, దేశ సేవ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ సిబ్బందిని స్మరించుకుంటామని తెలిపారు. పోలీస్ వారి ధైర్యం, త్యాగం, కర్తవ్య నిబద్ధత వల్లే మన సమాజం నేడు శాంతి, భద్రతలు పరిరక్షించబడుతున్నాయన్నారు. ప్రతి సంవత్సరం దేశ రక్షణలో అమరులైన వారి పేర్లను న్యూ ఢిల్లీలోని నేషనల్ పోలీస్ మెమోరియల్ వద్ద చెక్కబడతాయని, అక్కడి జ్యోతి నిరంతరం వెలుగుతూ



ఉంటుందని తెలిపారు. ఈ స్మారక చిహ్నం వారి ధైర్యం, కర్తవ్య నిబద్ధత, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఉత్సవాలు, ఎన్నికలు, ఉగ్రవాదం, నక్సలిజం, ట్రాఫిక్ నియంత్రణ, మహిళా భద్రత, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రతి చోటా పోలీస్ శాఖ ముందుంటుందని చెప్పారు. కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ అవగాహన, ఫిర్యాదుల పరిష్కారం వంటి కార్యక్రమాల ద్వారా పోలీసులు ప్రజలకు చేరువగా పనిచేస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన శైలిలో ముందుకుసాగుతున్నారన్నారు. గంజాయి అక్రమ రవాణా విక్రయాలను కట్టడి చెయ్యడంతో పాటు, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అతి క్లిష్టమైన డిజిటల్ అరెస్ట్ వంటి సైబర్ నేరాలను సైతం ఎస్పీ ఆధ్వర్యంలోని పోలీస్ యంత్రాంగం సునాయసంగా ఛేధించిందన్నారు. పోలీస్ యంత్రాంగానికి స్థానిక ప్రజల నుండి సహకారం లభిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ప్రజలందరూ బాధ్యత గల పౌరులుగా, చట్టాన్ని గౌరవిస్తూ, పోలీస్ సిబ్బందికి సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లమోటులో రెమిడిచెర్ల అనే పంచాయితిలో 2001 లో పంచాయితీ ఎన్నికల బందోబస్తు కోసం వెళ్లి తిరిగి వస్తుండగా నక్సల్స్ దాడిలో అసువులుబాసిన కానిస్టేబుళ్లు వై.మస్తాన్ బాబు, ఐ.వెంకటేశ్వర్లు, 2003లో దాచేపల్లి మండలం సారనగపల్లి అగ్రహారంలో నక్సల్స్ క్లేమోర్ మైన్ పేల్చిన ఘటనలో అసువులుబాసిన కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు ల కుటుంబ సభ్యులతో, జిల్లాలో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో మృతి చెందిన పోలీస్ సిబ్బంది కుటుంబసభ్యులతో జిల్లా కలెక్టర్, ఎస్పీ లు మాట్లాడి, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లపుడు అండగా ఉంటామని ధైర్యం చెప్పి వారికి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం పోలీస్ అమర వీరుల స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించే ర్యాలీని జిల్లా కలెక్టర్, ఎస్పీ, బాపట్ల శాసన సభ్యులు సంయుక్తంగా పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పోలీసులతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేసుకుంటూ అంబేద్కర్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది బీచ్ లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలి: జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 21 : పర్యాటకులకు స్నేహపూర్వకమైన వాతావరణంలో బీచ్ లు ఉండేలా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. పర్యాటకులను ఆకర్షించే అంశంపై సంబంధితశాఖల అధికారుల వీక్షణ సమావేశంలో మేఘో మథనం కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. బాపట్ల జిల్లా పర్యాటక రంగానికి చాలా కీలకమైనదిగా ఉందని కలెక్టర్ చెప్పారు. ఆరు మండలాలలో సముద్ర తీర ప్రాంతం ఉందన్నారు. సముద్ర తీర ప్రాంతాలైన 17 పంచాయతీలలో బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ఎనిమిది పంచాయతీ పరిధిలో తొమ్మిది బీచ్ లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలని ఆదేశించారు. ఆ మేరకు సదరు పంచాయతీ సమావేశాలలో తీర్మానం చేయాలన్నారు. బీచ్ లు కొనసాగే పంచాయతీలలో ఆర్థిక వనరులు పెరగడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. బీచ్ లను అపరిశుభ్రం చేస్తే జరిమానాలు విధించాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తే జరిమానా, దుకాణాల వద్ద చెత్త వేసినా, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగించినా జరిమానా విధించాలన్నారు. రిసార్ట్స్ వద్ద వేడుకలు జరిగితే పరిశుభ్రత బాధ్యత వారిదేనన్నారు. ఏదైనా కార్యక్రమాలు రిసార్ట్స్ వెలుపల నిర్వహిస్తే నామమాత్రం రుసుము చెల్లించే విధానం ప్రవేశపెట్టాలన్నారు. దుకాణాలకు, వాహనాల పార్కింగ్ కు ధరలు నిర్ణయిస్తూ పంచాయతీలలో తీర్మానం చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వసూలు చేసే నగదును బీచ్ ల పరిశుభ్రతకు వినియోగించాలన్నారు. చేసిన తీర్మానాలు పక్కాగా అమలు చేయడానికి ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ఉండాలన్నారు. ప్రతిరోజు బీచ్ ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బీచ్ రహదారిలో అధికంగా చెత్త కుండీలు ఏర్పాటు చేయాని కలెక్టర్ తెలిపారు. బీచ్ లు పరిశుభ్రంగా ఉంచుకుంటే పర్యాటకులు సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. ఆహ్లాద వాతావరణంలో బీచ్ లు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్నేహపూర్వకమైన వాతావరణంలో బీచ్ లు ఉండేలా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతివారం బీచ్లను సందర్శిస్తామన్నారు. పర్యాటకులు సందర్శించే ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉంటే ఉపేక్షించేది లేదని, వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు.



పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో ఆ ప్రాంతాలలలో మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, డి ఎల్ డి వో లు, ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు నిత్యవసర వస్తువుల చట్టం నియంత్రణ పరిధిలోకి వస్తాయి....



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 21 : అధిక మోతాదులో ఎరువుల వాడకంను నియంత్రించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం, స్థానిక కలెక్టరేట్లోని మినీ వీక్షణ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ జిల్లాస్థాయి భూమాత రక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో మరియు ఆహార భద్రతను నిర్ధారించడంలో ఎరువులు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. ఎరువులు పంటల ఆరోగ్యకరమైన పెరుగుదలకు మరియు ఆహార నాణ్యతను మెరుగుపరచడానికి అవసరమైన పోషకాలను అందిస్తాయని ఆయన తెలిపారు. ఎరువులు నిత్యవసర వస్తువుల చట్టం నియంత్రణ పరిధిలోకి వస్తాయని ఆయన తెలిపారు. రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం ఎరువులపై భారీ సబ్సిడీ అందిస్తుందని, గత కొన్ని సంవత్సరాలుగా యూరియా మరియు డిఏపి వినియోగం గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. ఎరువులను ఎక్కువగా వాడడంలో రైతులకు సరైన అవగాహన లేకపోవడమేనని ఆయన అన్నారు. స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి మరియు నేల ఆరోగ్యాన్ని కాపాడడానికి కేంద్ర ప్రభుత్వం " ధర్తి మాతా బచావో అభియాన్ "(భూమాత రక్షణ కమిటీ) కార్యక్రమం చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయి కమిటీలను నియమించినట్లు ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో రభి మరియు ఖరీఫ్ సీజన్లకు ముందు సాయిల్ హెల్త్ కార్డు సిఫార్సుల ఆధారంగా సమతుల్య ఎరువుల వాడకానికి సంబంధించి గ్రామ పంచాయితీ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అధిక రసాయన ఎరువులు వినియోగించే ప్రదేశాలను గుర్తించి వారికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. రైతులు తమ పొలాల నేల పరిస్థితులను మెరుగుపరచడానికి రసాయన ఎరువులను వివేకవంతంగా ఉపయోగించమని ప్రోత్సహించడం, రైతులకు పంపిణీ చేయబడిన నేల ఆరోగ్య కార్డు నేలలో సూక్ష్మ పోషకాల లోపాన్ని తీర్చడంలో సహాయపడుతుందని ఆయన తెలిపారు. జిల్లా అంతట ఎరువుల వాడకాన్ని పరిశీలించి సమతుల్య వినియోగం కోసం ప్రత్యేక ప్రచారాలను చేపట్టాలన్నారు. అధిక ఎరువుల వినియోగ ప్రాంతాలను గుర్తించి కృషి విజ్ఞాన శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కోసం గ్రామపంచాయతీ సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎరువుల నిల్వ స్థితిని పరిశీలించి మిగిలును లోటు ప్రాంతాలకు సిఫార్సు చేయాలని ఆయన అన్నారు. రసాయన ఎరువులను వివేకవంతంగా వాడటం వల్ల సాగు ఖర్చు తగ్గుతుందని, అధిక ఉత్పాదకత సాధించడం వల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. ఎంత విస్తీర్ణానికి ఎంత మోతాదులో యూరియా వాడాలి, ఈ విషయమై వ్యవసాయ అధికారులు ప్రజలతో మమేకమై వారికి అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. భూ పరీక్షలను నాణ్యతతో చేయాలని ఆయన అన్నారు. యూరియా మోతాదు ఎక్కువ వాడటం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. రైతులకు ఎంత యూరియా కావాలో ముందుగా రైతుల వద్ద నుండి సమాచారం సేకరించాలని ఆ దిశగా రైతులకు ఎంత యూరియా అవసరమో అంతవరకు మాత్రమే వారికి అందించాలని ఆయన తెలిపారు. యూరియాను ఇతర ప్రాంతాలకు ఎగుమతి కాకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలో యూరియా వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతుల ద్వారా వ్యవసాయాన్ని పెంచే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏ ఏ ఓ అన్నపూర్ణ, గుంటూరు జడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ, టౌన్ డీఎస్పీ రామాంజనేయులు, ఇతర కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నంలో 'సాధన' ఉచిత మెగా ఆరోగ్య శిబిరం విజయం




సీతానగరం:

పురుషోత్తపట్నం గ్రామంలో సాధన మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. రాజమండ్రికి చెందిన గౌతమి నేత్రాలయం, రమా డెంటల్ కేర్, మధర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ సహకారంతో ఈ శిబిరం జరిగింది. శిబిరంలో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, స్త్రీ శిశు ఆరోగ్య పరీక్షలు మొత్తం 250 మందికి నిర్వహించారు. పురుషోత్తపట్నం గ్రామంలోని వృద్ధులు, మహిళలు, సాధన ఆశ్రమం డే-కేర్ లబ్ధిదారులు, అంగన్వాడీ పిల్లలు, పాఠశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మధర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండి డా. ఉష కిరణ్, డా. సౌమ్య, రమ డెంటల్ డా. పవన్ కుమార్, గౌతమి నేత్రాలయం అప్తాల్మోలాజిస్ట్ కన్నాయమ్మ సహా పలువురు వైద్యులు మరియు సిబ్బంది శిబిరంలో పాల్గొని ఉచిత సేవలు అందించారు. ఉచిత సేవలు అందించిన వైద్యులు, సిబ్బందిని శిబిరం అనంతరం సాధన ఛైర్మన్ పి. సుజ్ఞాన కుమారి సత్కరించారు

# యల్.బి.ఆర్.సి.ఈ లో "టీచింగ్ అండ్ లెర్నింగ్ స్టాటర్జిస్ " పై అవగాహనా సదస్సు



**ఎన్టీఆర్ జిల్లా మైలవరం**

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో IQAC వారి ఆధ్వర్యంలో యువ అధ్యాపకులకు "టీచింగ్ అండ్ లెర్నింగ్ స్టాటర్జిస్" అనే అంశం పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. ఆర్ చంద్ర శేఖరమ్, ఫార్మర్ ప్రిన్సిపాల్, %వాదీ=జజు% మరియు ఫార్మర్ ప్రొఫెసర్, NIT Warangal వారు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు . ఈ సందర్భంగా అయన ప్రసంగిస్తూ విద్యార్థులకు ఒక విషయాన్ని సమర్థవంతంగా బోధించడానికి మరియు వారు అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయులు ఉపయోగించే పద్ధతులు మరియు వ్యూహాల సమాహారం. ఈ వ్యూహాలలో బోధనా పద్ధతులు, అభ్యాసన పద్ధతులు, విద్యార్థుల అభ్యాసనను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు ఉపయోగించే ప్రణాళికాబద్ధమైన పద్ధతులు. ఉదాహరణకు ఉపన్యాసాలు, చర్చలు, సమూహ కార్యకలాపాలు, ప్రాజెక్టులు, మరియు విద్యార్థులను ప్రశ్నించేలా ప్రోత్సహించే పద్ధతులు గురించి మరియు విద్యార్థులు కేవలం సమాచారాన్ని గుర్తుంచుకోవడమే కాకుండా, దానిని అర్థం చేసుకుని, మరింత లోతుగా ప్రశ్నించేలా చేయడం ఎలానో వివరించారు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్క అధ్యాపకులు ఈ పద్దతులను అనుకరించి పాఠ్య%శీ%శాలను బోధించాలని తద్వారా విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయగలరని తెలిపారు.

# ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందజేత...



**భీమవరం**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి -4 లో భాగంగా ఇద్దరు దివ్యాంగులకు శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) చేతుల మీదుగా ట్రై సైకిల్స్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని వికలాంగుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని, పి -4 లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం, దిరుసుమర్రు గ్రామానికి చెందిన ఇద్దరు దివ్యాంగులకు దాతల సహకారంతో ట్రై సైకిల్స్ ను అందించామని అన్నారు. కార్యక్రమంలో కంతేటి వెంకటరాజు, భట్టిప్రోలు శ్రీని వాసరావు, యర్రంశెట్టి శివకృష్ణ, మెగా ప్యాన్స్ పట్టణ అధ్యక్షుడు చల్లా రాము, మాజీ కౌన్సిలర్ ఎండి నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా రాత్రింబవళ్లు సమాజ రక్షణకై కృషి చేసేదే పోలీసు వ్యవస్థ......

**భీమవరం**

దేశ అంతర్గత భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన వీర పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న నిర్వహించే పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకుని పశ్చిమ గోదావరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భీమవరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో విధి నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ లిస్మృతి పోలీస్ పెరేడ్ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ హాజరు కాగా, గౌరవ అతిథులుగా రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ , భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి , ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు , కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్త పల్లి సుబ్బారాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు మరియు అధికారాలు హాజరయ్యారు. ముందుగా సమాజ భద్రత, రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా విచ్చేసిన ప్రముఖులు, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్.,, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)వి. భీమారావు , జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.సత్య నారాయణ అమరవీరుల కుటుంబ సభ్యులు మరియు ఇతర అధికారులు అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళు లర్పించారు. తదుపరి సాయుధ దళాల గౌరవ వందనం మధ్య, వీరమరణం పొందిన పోలీసుల గౌరవార్థం మౌనం పాటించారు. అనంతరం విధి నిర్వహణలో అమరులైన పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన పోలీసు కుటుంబ సభ్యులను గౌరవ అతిధుల సమక్షంలో జిల్లా ఎస్పీ సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా లికేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లా డుతూ..దేశ రక్షణతో పాటు ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడడంలో పోలీసులు నిమగ్నమై పనిచేస్తారని, శాంతిభద్రతల పరిరక్షణ, సంఘ విద్రోహ శక్తుల అణచివేత, ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణ సహా ట్రాఫిక్



క్రమబద్ధీకరణ వంటి అనేక అంశాలలో పోలీసుల పాత్ర కీలకమని ఆయన వివరించారు. ఒకవిధంగా చెప్పాలంటే, పోలీసు వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోతే ఏ వ్యవస్థ కూడా సరిగా పనిచేయదని, అందువలన పోలీసు వ్యవస్థ ప్రాముఖ్యతను మనమందరం తెలుసుకోవాలని మంత్రి ఉద్ఘాటించారు. ఎటువంటి విరామం లేకుండా, రాత్రింబవళ్లు ప్రజల కోసం నిరంతరం పనిచేసే వ్యవస్థ పోలీసు వ్యవస్థ అని అనడంలో ఎటువంటి సందేహం లేదని, భారత సరిహద్దులో సైనికులు దేశ రక్షణ కోసం ఉంటే, అంతర్గత శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతను పోలీసులు తమ భుజస్కంధాలపై వేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం ప్రతీ దీపావళిని సరిహద్దు సైనికులతో జరుపుకోవడం వారిలో ఆత్మస్థైర్యం నింపడానికి, వారి నిబద్ధతను మరియు కఠోర శ్రమను గౌరవించడానికి కారణమని గుర్తుచేస్తూ, అదేవిధంగా ఈ సంస్మరణ దినాన్ని నిర్వహించడం ద్వారా పోలీసులలో నైతిక స్థైర్యాన్ని పెంపొందించడంతో పాటు, అమరులైన వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పోలీసుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని, రానున్న రోజుల్లో వారి సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు అమలు చేయ డానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు. చివరగా, అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ప్రకటించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్., మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ నేపథ్యాన్ని వివరించారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా దళాలతో జరిగిన భీకర పోరాటంలో అసువులుబాసిన 10 మంది సీఆర్‌పీఎఫ్ (%జ౯ాఖీ%) జవాన్ల త్యాగానికి ప్రతీకగా ఈ రోజును దేశవ్యాప్తంగా పాటిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సర కాలంలో పశ్చిమగోదావరి జిల్లాలో విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన

1. డీఎస్పీ - శ్రీ ఎం. చక్రధరరావు,
2. ఎస్సై బి శ్రీ ఎ.జి.ఎస్ మూర్తి,
3. పిసి - 1216, శ్రీ సిహెచ్. వెంకటేశ్వర రావు,
4. పిసి - 1415, శ్రీ పి. శ్రీహరి,
5. పిసి - 450, శ్రీ జి. సురేంద్రనాథ్,
6. జెసి - 6674, శ్రీ పి. సుధీర్ బాబు(గ్రేహౌండ్),
7. జెసి - 7167, శ్రీ కె. మనోజ్ కుమార్(గ్రేహౌండ్స్)

తో సహా దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన 191 మంది పోలీస్ సిబ్బందికి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనుల ఆశయాలను స్మరించుకుంటూ, వారి త్యాగాల సాక్షిగా అంకిత భావంతో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఎస్పీ ఈ సందర్భంగా పునరుద్ఘా టించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)వి. భీమారావు , జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం. సత్యనారాయణ , భీమవరం సబ్ డివిజన్ డిఎస్పీ రావూరి గణేష్ జయసూర్య ,తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ డీఎస్పీ డి. విశ్వనాథ్ , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి. పుల్లారావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర రావు, ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె. వెంకట్రావు మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఇందుమతి పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ సి. హెచ్. మోజేష్, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర అధికారులు మరియు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పోలీసు అమర వీరులకు ఘన నివాళి

## సేవా స్ఫూర్తి - సమాజ భద్రతకు ప్రతీకగా పోలీసుల త్యాగం

**రాజమహేంద్రవరం,**

అమరులైన పోలీసు సిబ్బందికి ఘన నివాళి అర్పిస్తూ రాజమహేంద్రవరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన "పోలీస్ కమేమరేషన్ డే" కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా పోలీసు అధికారి డి. నరసింహ కిషోర్ తదితరులు పాల్గొని అమరుల త్యాగాలకు పుష్పాంజలి ఘటించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, "సమాజంలో శాంతి భద్రతలను కాపాడే కీలక బాధ్యత పోలీసులు నిర్వర్తిస్తున్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన 191 మంది అమరుల వీరోచిత సేవలను స్మరించుకోవడం గర్వకారణం. కుటుంబం కంటే ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చే మీ సేవలు అమూల్యం. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల పట్ల నిబద్ధతతో ఉంది," అని అన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, "1959 అక్టోబర్ 21న లడక్ ప్రాంతంలో చైనా దాడుల సందర్భంగా సిఆర్పిఎఫ్ జవానులు ప్రాణత్యాగం చేశారు. ఆ సేవా స్ఫూర్తిని , వారి ప్రాణ త్యాగం ను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది ఆత్మ నిబద్ధతతో పనిచేయాలని, వారి కుటుంబ సభ్యుల సహకారం విలువైనదని గుర్తించాలి," అని తెలిపారు. సభాధ్యక్షులు ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ, "దేశ భద్రత కోసం త్యాగం చేసిన అమరుల జ్ఞాపకార్థం నిర్వహించే ఈ కార్యక్రమం ప్రతి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం అన్నారు. మాదక ద్రవ్యాలు, సింథటిక్ డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలను ఎదుర్కోవడంలో పోలీసు వ్యవస్థ మరింత కృషి చేయాలి," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, అడిషనల్ ఎస్పీలు (అడ్మిన్) ఎన్.బి.ఎం. మురళి కృష్ణ, (లా అండ్ ఆర్డర్) ఏ.వి. సుబ్బరాజు, (ఏ ఆర్) ఎల్. చెంచి రెడ్డి, డీఎస్పీలు (ఎస్.బి) బి. రామకృష్ణ, (నార్త్ జోన్) వై. శ్రీకాంత్, (ఈస్ట్ జోన్) బి. విద్య, (సౌత్ జోన్) కిషోర్, (కొవ్వూరు) దేవకుమార్, (ఏ ఆర్)



రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అమరులైన 191 మంది పోలీసుల పేర్లు చదివి వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి, ప్రత్యేక ఆహ్వానితులు, తదితరులు చివరగా స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి గౌరవ వందనం సూచికగా నివాళులు అర్పించారు.

# సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకోండి

## కృష్ణాజిల్లా అందత్వ నివారణ అధికారి ప్రభుత్వ నేత్ర వైద్య నిపుణులు.. డాక్టర్ జి. భానుమూర్తి

మచిలీపట్నం : వయసుతో నిమిత్తం లేకుండా సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని లేకపోతే వాటి ప్రభావం కంటిపై పడుతుందని కృష్ణాజిల్లా అందత్వ నివారణ అధికారి, మచిలీపట్నం జిల్లా సర్వజన ఆస్పత్రి ప్రముఖ నేత్ర వైద్యులు జి. భానుమూర్తి అన్నారు. మచిలీపట్నం మోడరన్ ఐ కేర్ నిర్వాహకులు మహమ్మద్ నియాజ్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ పాలెం ఉర్దూ షాది ఖానా లో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి డాక్టర్ భానుమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ఉచిత సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ భానుమూర్తి మాట్లాడుతూ మారుతున్న సమాజంలో చంటి పిల్లలకు సెల్ ఫోన్ చూపించి ఫీడింగ్ ఇస్తున్నారని అది మంచి పద్ధతి కాదు అని అన్నారు. యువత ఎక్కువ సమయం సెల్ ఫోన్ ఉపయోగించడం వలన వయసు పెరిగిన తర్వాత దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని అన్నారు. సెల్ ఫోను అత్యవసర సమయాల్లోనే ఉపయోగించాలని, చీకట్లో సెల్ ఫోన్ వినియోగం మరింత ప్రమాదకరమని అన్నారు. ప్రతి ఒక్కరు కంటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా షుగర్ ఉన్న పౌరులు ప్రతి ఆరు నెలలకు చికిత్స పరీక్షలు పొందాలని అన్నారు. మెరుగైన కంటిచూపు కోసం పాలు, గుడ్లు, ఆకుకూరలు వంటి పోషక పదార్థాలు తీసుకోవాలని అన్నారు. మరో వైద్యులు సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ కాగిత రాకేష్ మాట్లాడుతూ న్యూరో కేసులు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా మెదడులోని కణి తలు, తలకు గాయాలు, మూర్ఛ, మెడనొప్పి, నడుము నొప్పి, కళ్ళు తిరగటం పార్కిన్సన్ సంబంధిచిన జబ్బులు ఉన్నప్పుడు ప్రాథమిక స్థాయి నుండే మందులు వాడి నివారణ చేసుకోవచ్చని అన్నారు. నరాల పనితీరు అంచనా వేయటానికి



ఎలక్ట్రోమాయో గ్రాఫి పరీక్షలు అవసరం కావచ్చని అన్నారు. నరాల బలహీనత ఉన్నవారు విటమిన్లు ఖనిజాలు పుష్కలంగా ఉండే నారింజ జామ బెర్రీలు వంటి పండ్లు కూరగాయలు ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని, మెగ్నీషియం అధికంగా ఉండే ఆహారాలు కూడా ఉంటాయని అన్నారు. నరాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మరియు మెదడు పనితీరు మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం తగినంత నిద్ర మరియు విశ్రాంతి తీసుకోవడం అవసరమని అన్నారు. మరో న్యూరో సర్జన్ డాక్టర్ పరస లక్ష్మీ భావన మాట్లాడుతూ సరైన పోషక పదార్థాలు తీసుకోకపోవడం వలన రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవటం తగిన వ్యాయామం నడక లేకపోవడం వలన యువతలో ఎక్కువగా నరాలకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ నరాలు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ధూమపానం మద్యం కు దూరంగా ఉండాలని సూచించారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ప్రతి వైద్యుడు తమ సమయంలో కొంత సమాజం పేదవారికి కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉందని, పేదవారికి ఉచితంగా అందించే వైద్య సేవలు మాధవ సేవతో సమానమని అన్నారు. నేడు ఉచిత మెడికల్ క్యాంపులో పేదవారికి కాగిత రాకేష్,పరసా లక్ష్మీ భావన ఖరీదైన మందులను ఉచితంగా అందించడం అభినందనీయమని బాలాజీ అన్నారు. కృష్ణాజిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరస మధుసూదనరావు మాట్లాడు తూ జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో పేదవారి కోసం మోడ్రన్ ఐ కేర్ ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి సీనియర్ డాక్టర్లతో ఉచితంగా వైద్యము మందులు అందించడం ఆదర్శమైన కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసిమ్ బేగ్ మాటలతో దీపావళి పండుగ రోజున డాక్టర్లు తమ కుటుంబంతో కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా మందులు అందించటం సంతోషదాయకమన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బావ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో వైద్యం అందిన పేదవారికి ఈ విధమైన ఉచిత మెగా శిబిరాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య శిబిరం నిర్వహించి సుమారు 300 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మోడరన్ ఐ కేర్ యజమాని ఎండి. నియాజ్ ను అందరు అభినందించారు.

# తిరుమల శ్రీవారికి 11 నెలల్లో భారీ విరాళాలు..

## కళ్లుచెదిరే మొత్తం, ఏకంగా రూ.వందల కోట్లు



అమరావతి : తిరుమల శ్రీవారికి భక్తులు భారీగా విరాళాలు అందించారు. గత 11 నెలల్లో రికార్డు స్థాయిలో రూ. 918.6 కోట్లు వచ్చాయి. అన్నప్రసాదం, శ్రీవాణి ట్రస్ట్‌లకు అత్యధికంగా విరాళాలు అందాయి. ఆన్‌లైన్ ద్వారానే ఎక్కువమంది దాతలు విరాళాలు సమర్పిస్తున్నారు. మరోవైపు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెంకటపాలెం ఆలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, భక్తులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తిరుమల శ్రీవారికి భారీగా విరాళాలు వచ్చాయి.. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ట్రస్ట్‌లకు భక్తులు విరాళాలు అందజేశారు. గడిచిన 11 నెలల్లో రికార్డు స్థాయిలో ఏకంగా రూ 918.6 కోట్లు విరాళాలు (2024 నవంబర్ 1 నుంచి- 2025 అక్టోబర్ 16వ తేదీ వరకు) అందాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీకి క్రమంగా దాతలు పెరుగుతున్నారు. ఈ విరాళాలలో అత్యధికంగా ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ 338.8 కోట్లు విరాళాలు వచ్చాయి. శ్రీవాణి ట్రస్ట్‌కు రూ 252.83 కోట్లు.. శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్ కు రూ 97.97 కోట్లు.. ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ 66.53 కోట్లు.. ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ కు రూ 56.77 కోట్లు వచ్చాయి. ఎస్వీ విద్యాదాన ట్రస్ట్ కు రూ 33.47 కోట్లు, బర్డ్ ట్రస్ట్ కు రూ 30.02 కోట్లు, ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్ కు రూ 20.46 కోట్లు, ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్ కు రూ 13.87 కోట్లు, ఎస్వీబీసీ కు రూ 6.29 కోట్లు, స్విమ్స్ కు రూ 1.52 కోట్లు ఇచ్చారు. అలాగే ఆఫ్ లైన్ కంటే ఆన్ లైన్ ద్వారానే ఎక్కువ సంఖ్యలో దాతలు విరాళాలు సమర్పిస్తున్నారు. ఆన్ లైన్ ద్వారా రూ 579.38 కోట్లు.. ఆఫ్ లైన్ ద్వారా 339.20 కోట్లు విరాళాలు వచ్చాయి. దాతలకు తగిన గౌరవం, సదుపాయాలు కల్పించడంలో ఎక్కడా లోపం తలెత్తకూడదని టీటీటీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆదేశించారు. ట్రస్ట్‌లకు విరాళాలతో పాటు పలు నిర్మాణాలు, యంత్రాలు కొనుగోలు, సాంకేతిక అభివృద్ధికి దాతలు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విరాళాలు వస్తాయని భావిస్తున్నారు. మరోవైపు.. 'అమరావతిలోని వెంకటపాలెం సమీపంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సందర్శించారు. సాధారణ భక్తుడిలా టీటీడీ ఛైర్మన్ దర్శనానికి వెళ్లారు. ఆలయంలో భక్తులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. కొందరు సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవదేవుడి అలంకరణ, క్యూలైన్లు, ఏర్పాట్లపై స్థానిక అధికారులు, సిబ్బందిపై ఆయన మండిపడ్డారు. ఆలయ ఉద్యోగులు ఇలాంటి నిర్లక్ష్యాన్ని వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇకపై దేశంలోని అన్ని శ్రీవారి ఆలయాలను ఆకస్మికంగా సందర్శించాలని ఛైర్మన్ నిర్ణయించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, నిర్వహణ మరింత నాణ్యంగా ఉండాలని అధికారులకు ఆయన సూచించారు. టీటీడీ ఛైర్మన్ ఆలయానికి చేరుకోగానే టెంపుల్ అర్చకులు, ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, సందీప్ స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు' అని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది.

# ఏపీలో కొత్తగా రైల్వే లైన్.. ఈ రూట్‌లోనే, 446 కిలోమీటర్లు.. పూర్తి వివరాలివే



అమరావతి : వాల్తేరు డివిజన్‌కు అత్యధిక ఆదాయం తెచ్చే కొత్తవలస-కిరండూల్ (కేకే) లైన్ డబ్లింగ్ పనులు వేగవంతమయ్యాయి. భారీ వర్షాలు, కొండచరియలు ప్రాజెక్టుకు ఆటంకం కలిగిస్తున్నాయి. అయితే 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని భావించారు. కానీ 2027-28 నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ డబ్లింగ్ వల్ల ఐరన్‌ఓర్ రవాణా మెరుగుపడి, పరిశ్రమలకు మేలు జరుగుతుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో సరకు రవాణా 21% పెరిగింది.%ఆంధ్రప్రదేశ్‌లోని వాల్తేరు రైల్వే డివిజన్‌లో కొత్తవలస-కిరండూల్ (కేకే) లైన్ వాల్తేరు రైల్వే డివిజన్‌కు అత్యధిక ఆదాయం తెచ్చిపెడుతోంది. బచేలిలోని గనుల నుంచి ఐరన్‌ఓర్‌ను ఈ మార్గం ద్వారానే విశాఖపట్నం తరలించి, అక్కడి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు పంపిస్తారు. ఈ మార్గం కొండలు, గుట్టలు, వాగులు మీదుగా వెళ్తుంది. వర్షాలు ఎక్కువగా కురిస్తే, కొండల పైనుంచి బండరాళ్లు జారి రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగిస్తాయి. వాటిని వెంటనే తొలగించాల్సి వస్తుంది. ప్రస్తుతం ఒకే మార్గం ఉండటం వల్ల పరిశ్రమలకు ఐరన్‌ఓర్ సకాలంలో చేరడం లేదు. ఈ సమస్యలను అధిగమించడానికి, కొత్తవలస-కిరండూల్ కేకే లైన్‌ను డబ్లింగ్ చేయాలని (అంటే మరో మార్గాన్ని అదనంగా నిర్మించాలని) నిర్ణయించారు. అయితే కొత్తవలస-కిరండూల్ (కేకే) లైన్ డబ్లింగ్ పనులు ఊపందుకున్నాయి. బచేలి గనుల నుంచి ఐరన్‌ఓర్‌ను విశాఖపట్నం తరలించే ఈ కీలకమైన మార్గంలో, కొండలు, వాగులు దాటుతూ సాగే పనులకు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు ఆటంకం కలిగిస్తున్నాయి. వాస్తవానికి 2026 మార్చి నాటికి పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టుకు మరో రెండేళ్లు అదనంగా పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ డబ్లింగ్ వల్ల ఐరన్‌ఓర్ రవాణా సకాలంలో జరిగి, పరిశ్రమలకు ఇబ్బందులు తొలగిపోతాయి. సుమారు 446 కిలోమీటర్ల పొడవున కొత్త మార్గం వేయాల్సి ఉంది. ఈ పనుల్లో భాగంగా కొండలను తవ్వి సొరంగాలు, నదులపై వంతెనలు నిర్మించాల్సి వస్తోంది. ఇప్పటివరకు సుమారు 300 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి.కేకే లైన్ డబ్లింగ్ పనులు 2027-28 నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఆరు బ్లాకులు ఇంకా నిర్మించాల్సి ఉంది. అంటే 12 స్టేషన్ల మధ్య అదనపు ట్రాక్ పనులు పూర్తి కావాలి. ఈ పనుల్లో రెండు బ్లాకులు చాలా కష్టమైనవి. వాటిలో సొరంగాలు తవ్వాల్సి ఉంది. వీటిలో రెండు బ్లాకులు సొరంగాల నిర్మాణం వంటి క్లిష్టమైన పనులు ఉన్నాయి. బచేలి-కిరండోల్-కొరాపుట్ మధ్య నాలుగు బ్లాకుల పనులు మిగిలి ఉండగా, వాటిలో ఒకటి ఈ ఏడాది చివరికి, మిగిలినవి వచ్చే ఏడాది పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కేకే లైన్ వాల్తేరు డివిజన్‌కు జీవనాడి వంటిది. ఈ ఆర్థిక సంవత్సరంలో అనేక సవాళ్లు ఎదురైనా, గత ఏడాదితో పోలిస్తే 21 శాతం సరకు రవాణా పెరిగింది. తొలి ఆరు నెలల్లో 48 మిలియన్ టన్నుల సరకు రవాణా జరిగింది. ఎన్ఎండీసీకి ర్యాకుల కొరత రాకుండా చూసేందుకు, సరకు లేకపోయినా ఖాళీ ర్యాకులను పంపుతున్నారు. ఈ పనుల్ని మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు.

# డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ చదివినవారికి శుభవార్త..

## నెలకు రూ.31వేలు జీతంతో ఉద్యోగాలు



అమరావతి : డిగ్రీ, డిప్లొమాలు చదివి ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్న యువత ఇప్పుడు డ్రోన్ టెక్నాలజీతో ఉపాధి బాట పడుతోంది. ముఖ్యంగా పంటలకు పురుగు మందులు పిచికారీ చేసేందుకు డ్రోన్లను ఉపయోగించడంపై శిక్షణ పొంది, మంచి ఆదాయం సంపాదిస్తున్నారు. రైతులకు కూడా తక్కువ సమయంలో, తక్కువ నీటితో పిచికారీ చేసే అవకాశం కలుగుతోంది. ఇది గ్రామీణ యువతకు కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. డిగ్రీ, డిప్లొమాలు చదివి ఉద్యోగాలు లేక ఖాళీగా ఉంటున్న గ్రామీణ యువత ఇప్పుడు డ్రోన్ టెక్నాలజీ వైపు ఆసక్తి చూపుతోంది. ముఖ్యంగా పంటలకు పురుగు మందులు పిచికారీ చేసేందుకు డ్రోన్లను ఉపయోగించడంపై శిక్షణ పొంది.. మంచి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో యువకుల ఈ ఆసక్తిని గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఒక ప్రైవేట్ కంపెనీ సహకారంతో ఉచితంగా శిక్షణ ఇప్పించారు. 14 మంది యువకులు శిక్షణ తీసుకుని.. ఇప్పుడు వివిధ ప్రాంతాలలో డ్రోన్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నారు. ఈ డ్రోన్ టెక్నాలజీ ద్వారా యువత మంచి ఆదాయం సంపాదిస్తున్నారు. యువకులు డ్రోన్‌తో పంటలకు పురుగు మందులు పిచికారీ చేస్తే, రైతులు ఎకరాకు రూ.400 చెల్లిస్తున్నారు. ఒక డ్రోన్ ఆపరేటర్ రోజుకు సుమారు 20 ఎకరాలలో పిచికారీ చేయొచ్చు. దీని ద్వారా రోజుకు రూ.8 వేల ఆదాయం వస్తుంది. ఈ ఆదాయంలో కొంత భాగాన్ని శిక్షణ ఇచ్చిన కంపెనీకి చెల్లిస్తారు. మిగిలిన మొత్తంతో పాటు, కంపెనీ నెలనెలా రూ.21 వేల జీతం కూడా అందిస్తుంది. దీంతో డ్రోన్ ఆపరేటర్లు నెలకు మొత్తం రూ.31 వేల వరకు సంపాదిస్తున్నారు. ఇది గ్రామీణ యువతకు ఒక మంచి ఉపాధి మార్గంగా మారింది. ఈ డ్రోన్ పిచికారీ విధానం వల్ల రైతులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో మందులు పిచికారీ చేయవచ్చు. అలాగే మనుషులు నేరుగా మందుల ప్రభావానికి గురికాకుండా సురక్షితంగా ఉంటారు. ఈ కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడం ద్వారా యువత ఉపాధిని పొందుతున్నారు.డిగ్రీ చదివిన యువకుడు తెలంగాణలోని సూర్యాపేట ప్రాంతంలో డ్రోన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. మరో యువకుడు డిప్లొమా పూర్తిచేసి ఉద్యోగాల కోసం ప్రయత్నించినా రాలేదు.. ఏడాదిన్నర ఇంటి దగ్గర ఖాళీగా ఉన్నారు. ఆ తర్వాత డ్రోన్ ఆపరేటర్‌గా శిక్షణ తీసుకుని.. సదరు కంపెనీ తరఫున తెలంగాణలోని జనగాం జిల్లా పాలకుర్తిలో డ్రోన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. ఐటీఐ పూర్తిచేసిన మరో యువకుడు మూడేళ్లపాటు ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసి.. జీతం తక్కువగా ఉండటంతో మానేశారు. ఆ యువకుడు కూడా శిక్షణ తీసుకుని జనగాం జిల్లా రఘునాథపల్లిలో పనిచేస్తున్నారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ, వ్యవసాయంలో సాంకేతికతను ప్రోత్సహిస్తోంది. గతంలో నిలిచిపోయిన కిసాన్ డ్రోన్ల పథకాన్ని పునరుద్ధరించి, నిబంధనలను సడలించింది. దీని ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పురుగు మందులు పిచికారీ చేయడానికి డ్రోన్లను రైతులకు అందుబాటులోకి తెస్తోంది. రైతులు ఈ పథకం పట్ల ఆసక్తి చూపుతున్నారు. డ్రోన్ సహాయంతో ఒక ఎకరంలో పురుగు మందు పిచికారీ చేయడానికి కేవలం 7 నిమిషాలు మాత్రమే పడుతుంది. అదే పనిని మనుషులు చేస్తే, భుజానికి స్ప్రే ట్యాంకు తగిలించుకుని చేయడానికి రెండు గంటలకు పైగా సమయం పడుతుంది. డ్రోన్ 12 లీటర్ల నీటితో ఒక ఎకరానికి పిచికారీ చేయగలదు. కానీ మనుషులు చేస్తే దాదాపు 100 లీటర్ల నీరు అవసరమవుతుంది. డ్రోన్ నేరుగా మొక్కలపై మందును పిచికారీ చేస్తుందని, దీనివల్ల మందు వృథా కాదు. మనుషులు పిచికారీ చేస్తే మందు వృథా ఎక్కువగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం రాయితీపై విత్తనాలు, వ్యవసాయ పరికరాలను కూడా రైతులకు అందిస్తోంది.

# ఆదివారం స్కూల్ నిర్వహిస్తున్న ప్రభుత్వ టీచర్.. కారణం తెలిస్తే శభాష్ అంటారు

అమరావతి :ప్రభుత్వ పాఠశాలలంటే చిన్నచూపు చూసేవారికి గుంటూరు జిల్లా టీచర్ శౌరి మాస్టర్ ఓ కొత్త దారి చూపించారు. ఆదివారం కూడా స్కూల్ తెరిచి, పిల్లలకు ఉచితంగా ఇంగ్లీష్ నేర్పిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులో ఉందని నిరూపిస్తున్నారు. పిల్లల్లో ఆంగ్లంపై భయాన్ని పోగొట్టి, వారిని ధైర్యంగా మాట్లాడేలా తీర్చిదిద్దుతున్నారు. వచ్చే ఏడాది స్కూల్లో పిల్లల సంఖ్య రెట్టింపు చేయడమే ఆయన లక్ష్యం. సాధారణంగా ప్రభుత్వ స్కూల్స్ అంటే తల్లిదండ్రులు ఇష్టపడరు.. అప్పులు చేసైనా సరే వేలు, లక్షల్లో ఫీజులు చెల్లించి మరీ ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్పిస్తారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పట్టించుకోరనే అపోహతో ఉంటారు. అందుకే ప్రభుత్వాలు ఆయా పథకాలను కూడా అమలు చేస్తోంది.. టీచర్లు కూడా స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచే పనిలో ఉన్నారు. గుంటూరు జిల్లాకు చెందిన ఓ టీచర్ ప్రభుత్వ పాఠశాలలను మించిన విద్యా సంస్థలు లేవని చాటి చెప్పేలా ఆదివారం స్కూల్ పేరుతో సరికొత్త ప్రయోగం చేస్తున్నారు. విద్యార్థులు కూడా ఆదివారం సెలవు దినమని అనుకోకుండా టీచర్‌కు సహకరిస్తున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన వల్లభాపురం శౌరి మాస్టర్ 30 ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆయన ప్రస్తుతం ఫిరంగిపురం మండలంలోని రేగడిగడ్డ మోడల్ ప్రైమరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా ఉన్నారు. కేవలం 30 మంది విద్యార్థులు మాత్రమే ఉన్న ఈ స్కూల్‌లో ప్రభుత్వ మోడల్ పాఠశాలల్లోని కార్పొరేట్ స్థాయి వసతులను తల్లిదండ్రులకు తెలియజేయడానికి "ఆదివారం పాఠశాల" అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. గతంలో పెదకాకాని ఉన్నత పాఠశాలలో 400 మందికి పైగా విద్యార్థులకు బోధించిన అనుభవం ఉన్న శౌరి మాస్టర్, రేగడిగడ్డలో పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లడం చూసి ఈ ఆలోచన చేశారు. రేగడిగడ్డ మోడల్ ప్రైమరీ పాఠశాలలో శౌరి మాస్టర్ ప్రతి ఆదివారం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో బోధనపై ఉన్న అనుమానాలను తొలగిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు విద్యార్థులకు ఉచితంగా ఆంగ్ల భాషలో శిక్షణ ఇస్తున్నారు. విద్య, ఉపాధికి కీలకంగా మారిన ఆంగ్లంలో విద్యార్థులు మంచి నైపుణ్యం సాధించేలా ఆయన కృషి చేస్తున్నారు. ఈ ప్రత్యేక తరగతులకు స్కూల్‌లోని 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు హాజరవుతున్నారు. శౌరి మాస్టర్ శిక్షణతో విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడగలుగుతున్నారు. ప్రశ్నలకు ధైర్యంగా సమాధానాలు చెప్పగలుగుతున్నారు. శౌరి మాస్టర్ బోధనతో విద్యార్థులు ఆంగ్ల పదాల క్రమం, క్రియారూపాలు, పద నిర్మాణం, వాక్యనిర్మాణాలను చాలా సులభంగా నేర్చుకుంటున్నారు. ఆయన బోధనా పద్ధతి అందరినీ ఆకట్టుకుంటోంది.జూన్‌లో రేగడిగడ్డ పాఠశాలకు బదిలీ మీద వచ్చిన శౌరి మాస్టర్, వచ్చే ఏడాదికి తన పాఠశాల విద్యార్థుల సంఖ్యను రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి, ఆయన గ్రామంలోని ఇతర పాఠశాలల విద్యార్థులతో పాటు, పక్క గ్రామాల్లోని ప్రైవేట్ పాఠశాలల్లో



చదువుతున్న విద్యార్థులకు కూడా ఆదివారాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. తనకున్న విస్తారమైన ఉపాధ్యాయ అనుభవాన్ని ఉపయోగించి, పిల్లలను ఆకట్టుకునేలా బోధన చేస్తున్నారు. ముఖ్యంగా, పిల్లలు ఆంగ్లం అంటే భయపడతారని గ్రహించి, ఆ భయాన్ని పోగొట్టడానికి సరదా మాటలు, కథలతో పాఠాలు చెబుతున్నారు. ఇతర పాఠశాలల్లో చదువుతున్న ఉన్నత పాఠశాల విద్యార్థులు కూడా ఈ ఆదివారం తరగతులకు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. ఈ ప్రత్యేక తరగతుల వల్ల తమకు ఎంతో మేలు జరుగుతుందని విద్యార్థులు ఆనందంలో ఉన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లల సంఖ్యను పెంచడమే లక్ష్యమంటున్నారు శౌరి మాస్టారు. వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు పెరుగుతాయని ధీమాతో ఉన్నారు.

# వైసీపీ జెడ్పీటీసీ దారుణ హత్య.. అప్పుడు ప్రాణాలతో బయటపడినా, ఈసారి మాత్రం

అమరావతి : అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ వారా నూకరాజు దారుణ హత్య కలకలం రేపింది. భూ వివాదంలో గిరిజనులతో జరిగిన గొడవల్లో ఈ హత్య జరిగినట్లు తెలుస్తోంది. గతంలోనూ నూకరాజుపై దాడి జరగడంతో పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఈ ఘటనపై రాజకీయ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు.అల్లూరు సీతారామరాజు జిల్లాలో జెడ్పీటీసీ హత్య కలకలంరేపింది. కొయ్యూరు మండలం వైఎష్సార్‌సీపీ జెడ్పీటీసీ వారా నూకరాజును దారుణ హత్య గురయ్యారు. రోలుగుంట మండలం చటర్జీపురం దగ్గర ఆయనకు పది ఎకరాల పొలం ఉంది.. ఆ భూమికి సంబంధించిన పట్టా ఆయన పేరు మీదే ఉందని చెబుతున్నారు. అయితే ఆ భూమిని గిరిజనులు సాగు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఈ భూ విషయంలో వివాదం నడుస్తోంది.. గిరిజనులతో గొడవలు జరుగుతున్నాయి. గతంలో ఆయన మీద గిరిజనులు దాడి చేశారు. ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో దాదాపు నెల రోజులపాటు చికిత్స పొంది ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు.ఈ గొడవలు జరుగుతుండటంతో.. పోలీసులు బైండోవర్ కేసులు కూడా నమోదు చేశారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం జెడ్పీటీసీ నూకరాజు భూముల దగ్గరకి వెళ్లారు. ఈ క్రమంలో గిరిజనులకు ఆయనకు మధ్య వాగ్వాదం జరిగింది.. మాటా మాట పెరిగి గిరిజనులు



ఆయనను హత్య చేసినట్లు తెలుస్తోంది. ఈ హత్య ఘటనపై సమాచారం అందుకున్న రోలుగుంటం పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు. జెడ్పీటీసీ నూకరాజు మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు. నూకరాజు మరణంతో కుటుంబసభ్యులు తీవ్ర విషాదంలో ఉన్నారు. భూ వివాదం నేపథ్యంలోనే హత్య చేశారా.. లేదా మరేదైనా కారణం ఉందా.. అనే కోణంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.కొయ్యూరు జెడ్పీటీసీ వార నూకరాజు కుటుంబాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పరామర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను రక్షించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. అందుకే చిన్న చిన్న వివాదాలు నడుమ హత్యలకు దారి తీసే పరిస్థితులు వస్తున్నాయని.. రెండు వర్గాల మధ్య భూ తగాదా విషయంలో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యం చేసిందన్నారు. దీనిపై రెండు వర్గాలపై బైండోవర్ చేసి చేతులు దులుపుకున్నారని.. ఈ కారణంగానే హత్య జరిగిందన్నారు.రాష్ట్రంలో పలుచోట్ల ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు గుడివాడ. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో సైతం ఇటువంటి ఘటనలు జరిగినా.. ఇదే జిల్లాకు చెందిన హోం మంత్రి వాటిని కట్టడి చేయడంలోజ విఫలమయ్యారన్నారు. ఈ హత్య కేసులో జెడ్పీటీసీ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలన్నారు. హోంమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే ఇలా హత్య జరగడం దారుణమన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లోపించిందని.. జెడ్పీటీసీ నూకరాజు హత్య ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించాలన్నారు వైఎస్సార్‌సీపీ నేతలు.

# భార్య కాపురానికి రాకపోతే మాత్రం ఇలా చేస్తారా..? ఏంటి గురూ ఇది..!



హైదరాబాద్:భార్య కాపురానికి రావడం లేదనే మనస్తాపంతో మెదక్ జిల్లా ముత్తాయికోట గ్రామానికి చెందిన యువకుడు శివరాజ్ (28) ఆత్మహత్య చేసుకున్నాడు. మూడేళ్ల క్రితం వివాహం జరిగిన వీరి మధ్య ఇటీవల తలెత్తిన మనస్పర్థలతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య తిరిగి రాకపోవడంతో తీవ్ర ఒత్తిడికి గురైన శివరాజ్ ఇంట్లో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. భార్య కాపురానికి రావడం లేదనే తీవ్ర మనస్తాపంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన మెదక్ జిల్లా ముత్తాయికోట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య తలెత్తిన మనస్పర్థలు, ఆ కారణంగా భార్య పుట్టింటికి వెళ్లిపోవడం... ఈ పరిణామాన్ని తట్టుకోలేకపోయిన భర్త సూసైడ్ చేసుకున్నాడు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికులు, పోలీసులు అందించిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పార్థిగల్ల శివరాజ్ (28) అనే యువకుడికి మూడేళ్ల క్రితం అల్లిపూర్‌కు చెందిన అఖిలతో వివాహం జరిగింది. పెళ్లయిన కొన్నాళ్ల పాటు వారి దాంపత్య జీవితం సంతోషంగా సాగినా.. ఇటీవల కాలంలో వారి మధ్య చిన్న చిన్న గొడవలు, అభిప్రాయ భేదాలు తలెత్తాయి. ఈ మనస్పర్థలు తీవ్ర రూపం దాల్చడంతో అఖిల కొంత కాలం క్రితం తన పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య ఎంతకీ కాపురానికి తిరిగి రాకపోవడంతో శివరాజ్ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యాడు. నిత్యం సంతోషంగా గడిపిన ఇంట్లో ఒంటరిగా ఉంటూ.. భార్య లేని లోటును భరించలేకపోయాడు. ఈ క్రమంలోనే సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసుకుని ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం శివరాజ్ తండ్రి రామకృష్ణయ్య తలుపులు తెరిచి చూడగా.. ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. వెంటనే కుటుంబసభ్యులు, స్థానికులు శివరాజ్‌ను హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించినా ఫలితం దక్కలేదు. అప్పటికే శివరాజ్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.మృతుడి తండ్రి రామకృష్ణయ్య ఫిర్యాదు మేరకు ఏఎస్సై రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. భార్య దూరమవడం, ఆ కారణంగా ఏర్పడిన తీవ్ర మనస్తాపమే ఈ ఆత్మహత్యకు ప్రధాన కారణంగా పోలీసులు భావిస్తున్నారు. అయితే, భార్యాభర్తల మధ్య గొడవలు సహజమైనప్పటికీ.. ఇంతటి తీవ్ర నిర్ణయం తీసుకోవడం సరికాదని స్థానికులు, కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. జీవితంలో ఎలాంటి సమస్యలు వచ్చినా.. సహనం కోల్పోకుండా, ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాల జోలికి పోకుండా, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా యువతలో ఈ రకమైన ఒత్తిళ్లకు లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్న సంఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఎప్పటికప్పుడు వారి మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని సామాజిక వేత్తలు కోరుతున్నారు.

# బంగర్రాజు.. ఒంటి మీద ఏకంగా 40 తులాల బంగారం




హైదరాబాద్: హైదరాబాద్, ఇందిరా నగర్‌లో నిర్వహించిన సందర్ సమ్మేళనానికి వచ్చిన ఓ డిగ్రీ విద్యార్థి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అందుకు కారణం.. అతడు ధరించిన బంగారు ఆభరణాలు. చేతి వేళ్లన్నింటికీ లావుపాటి బంగారు ఉంగరాలు, మెడ నిండుగా గొలుసులు, చేతికి బ్రేస్‌లెట్లు, కడియాలు ధరించి.. ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించాడు. అతడితో సెల్ఫీలు దిగేందుకు చాలా మంది ఆసక్తి చూపారు. ఇంతకు ఆ యువకుడు ఎవరు.. ఎక్కడి నుంచి వచ్చాడు అనే వివరాల కోసం...బంగారానికి, భారతీయులకు విడదీయరాని అనుబంధం ఉంది. మన వారికి బంగారం అంటే ఎంత అభిమానం అంటే.. ప్రేమించిన వారిని సైతం బంగారం అని ముద్దుగా పిలుచుకుంటారు. ధర ఎంత పెరుగుతున్నా సరే బంగారం కొనుగోళ్ల విషయంలో మన వారు మాత్రం తగ్గేదే లేదు అన్నట్లు ఉన్నారు. రేటు ఎంత పెరిగినా సరే.. కొనగోళ్లు మాత్రం తగ్గడం లేదు. మన దగ్గర మగవారు కూడా బంగారం ధరిస్తారు. చాలా మంది పురుషులు.. మెడలో గొలుసు, చేతికి ఉంగరాలు, బ్రేస్‌లెట్ వంటి ఆభరణాలు ధరిస్తారు. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే వ్యక్తి మాత్రం ఇందుకు భిన్నం. ఇతడు తన ఒంటి మీద ఏకంగా 40 తులాల బంగారం ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఆ వివరాలు..ఆదివారంనాడు హైదరాబాద్ నగరంలోని ఇందిరాపార్క్ వద్ద శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు ఎంతో మంది తరలి వచ్చారు. అయితే వీరిలో ఓ యువకుడు మాత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. కారణం సదరు యువకుడు.. చేతి వేళ్లన్నింటికీ బంగారు ఉంగరాలు.. చేతి మణికట్టుకు కడియం, బ్రేస్‌లెట్‌తో పాటు మెడలో బంగారు గొలుసులతో మెరిసిపోయాడు. మొత్తంగా ఈ యువకుడు తన ఒంటి మీద 40 తులాల బంగారం ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.ఇక ఈ యువకుడి వివరాలకు వస్తే.. ఇతగాడి పేరు మిర్యాల కృష్ణ. అంబర్‌పేటలో నివాసం ఉంటాడు. ప్రస్తుతం డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఇతడి తండ్రి బిజినెస్ మ్యాన్. సదర్ సమ్మేళనంలో పాల్గొనడానికి వచ్చిన ఈ యువకుడు తన ఒంటి మీద 40 తులాల బంగారం ధరించి వచ్చాడు. ఈ బంగర్రాజుతో సెల్ఫీ దిగేందుకు చాలా మంది ఆసక్తి చూపారు. ఇక అతడిని పలకరించగా.. తాను గత నాలుగేళ్లుగా ఇలా బంగారం ధరిస్తున్నాను అని చెప్పుకొచ్చాడు. అయితే నిత్యం గోల్డ్ ధరించనని కేవలం ఫంక్షన్లు, శుభకార్యాలకు వెళ్లేటప్పుడు మాత్రమే ఇలా ధరిస్తానని తెలిపాడు. ఇక తన తండ్రి కూడా ఇలానే గోల్డ్ ధరిస్తాడని చెప్పుకొచ్చాడు. అతడి ఒంటి మీద బంగారం చూసి ప్రతి ఒక్కరు ఆశ్చర్యపోయారు.ప్రతి ఏటా దీపావళి పండగ మరుసటి రోజు హైదరాబాద్ నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం సదర్ పండుగకు 'రాష్ట్ర పండుగ' హోదాను కల్పించింది. ఇదిలా ఉంటే ఈ సంవత్సరం ముషీరాబాద్‌లో జరిగిన సదర్ వేడుకలు అందరినీ ఎంతగానో ఆకర్షించాయి. ఈ సంవత్సరం వస్తాద్ గుమాన్ కాళీ అనే దున్నరాజు ఈసారి సదర్ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మధు యాదవ్ అనే వ్యక్తి.. దీన్ని కేరళ నుంచి తీసుకువచ్చారు. ఈక్రమంలో మధు యాదవ్.. ఈ దున్నకు రూ. 31 వేల ఖరీదైన రాయల్ సెల్యూట్ 21 ఇయర్స్ ఫుల్ బాటిల్ విస్కీని తాగించడం వైరల్‌గా మారింది.

# తిరుమల శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా దీపావళి ఆస్థానం..

## ప్రత్యేకతలివే, రూపాయి హారతి



అమరావతి :తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం ఘనంగా జరిగింది. మలయప్పస్వామి, భూదేవి, శ్రీదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, నూతన వస్త్రాల సమర్పణతో ఆస్థానం పూర్తయింది. మరోవైపు టీటీడీ అనుబంధ ఆలయాల్లో కూడా ఆస్థానం నిర్వహించారు. సోమవారం తిరుపతిలోని గోవిందరాజ స్వామి, కోదండరామస్వామి, కార్వేటినగరం వేణుగోపాలస్వామి ఆలయాల్లోనూ దీపావళి ఆస్థానాలు వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు భక్తులు దీపావళి ఆస్థానం కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.' తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ అర్చకులు, తిరుమల జీయంగార్ స్వాములు, పలువురు టిటిడి బోర్డు సభ్యులు, ఉన్నతాధికారులు ఆగమోక్తంగా జరిగిన ఈ ఆస్థానంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా, శ్రీ మలయప్పస్వామి,శ్రీ-భూ అమ్మవార్లు, విష్వక్సేనుల వారి ఉత్సవ మూర్తులను గరుడాళ్వారు సన్నిధిలో ఉంచి ఆస్థానం నిర్వహించారు. స్వామి ,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూర మంగళహారతులు సమర్పించి ప్రసాద నివేదనలను అర్చకస్వాములు ఆగమోక్తంగా నిర్వహించారు. నూతన పట్టు వస్త్ర సమర్పణను మూలవిరాట్టు, దేవతా ఉత్సవమూర్తులకు ధరింపజేసి రూపాయి హారతి, ప్రత్యేక హారతులను నివేదించారు. దీంతో తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం పూర్తి అయినది. అనంతరం తీర్థ, శఠారి మర్యాదలతో ఆలయ అధికారులను అర్చకులు ఆశీర్వదించారు' అని టీటీడీ తెలిపింది. టీటీడీ అనుబంధ ఆలయాల్లో కూడా దీపావళి ఆస్థానం నిర్వహించారు. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయాల్లో సోమవారం దీపావళి ఆస్థానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయ ప్రాంగణంలోని శ్రీ పుండరికవల్లి అమ్మవారి ఆలయం నుండి సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల మధ్య నూతన వస్త్రాలు, దీపాలు తీసుకువచ్చి శ్రీవారికి సమర్పించారు.. అనంతరం దీపావళి ఆస్థానం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ ఏఈవో ఏబీఎన్ చౌదరి, సూపరింటెండెంట్ చిరంజీవి, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో దీపావళి సందర్భంగా రాత్రి 7 నుండి 8 గంటల వరకు దీపావళి ఆస్థానం ఘనంగా నిర్వహించారు. దీపావళి సందర్భంగా సోమవారం రాత్రి 7 గంటలకు తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం నుండి నూతన వస్త్రాలు, దోశపడి, దీపాలు తీసుకువచ్చి శ్రీకోదండరామస్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించే సహస్ర కలశాభిషేకంసేవ, హనుమంత వాహనసేవను టిటిడి రద్దు చేసింది. కార్వేటినగరం శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో దీపావళి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు దీపావళి ఆస్థానం శాస్త్రవేత్తంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 8 నుండి 9 గంటల వరకు శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు ఇందులో స్వామి, అమ్మవార్ల ఉత్సవాలకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనములతో విశేషంగా అభిషేకం చేశారు.. సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతులకు గుడ్‌న్యూస్.. జస్ట్ 20 పైసలు మాత్రమే, అవి మాత్రం పూర్తిగా ఉచితం




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన రైతుల కోసం కుప్పంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఏర్పాటు చేసింది. ఇక్కడ ఆధునిక సాంకేతికతతో, తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయల నారును అందిస్తున్నారు. ఇండో-ఇజ్రాయెల్ పద్ధతుల్లో అంటుకట్టిన నారుతో పాటు, శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. రైతులకు తక్కువ ధరకే ఈ నారును అందిస్తున్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన రైతులను ప్రోత్సహించడానికి చర్యలు చేపట్టింది. చిత్తూరు జిల్లా కుప్పం మండలంలోని పెద్దబంగారునత్తంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఏర్పాటు చేసింది. ఇక్కడ కొత్త సాంకేతికతతో కూరగాయల నారును పెంచి, తక్కువ ధరకే రైతులకు అందిస్తున్నారు. అంతేకాకుండా, పెంపకంపై అవగాహన కూడా కల్పిస్తున్నారు. ఈ సెంటర్‌లో, ఇక్రిశాట్ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో టమాట, మిరప, క్యాప్సికం, వంగ, కాకర వంటి కూరగాయలకు సంబంధించిన నారును అంటుకడుతున్నారు. దీని కోసం ఇండో-ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. నాణ్యమైన విత్తనాలను తెప్పించి, వాటిని ఇక్కడ పెంచుతున్నారు. ఈ కేంద్రం ద్వారా రైతులు ఆధునిక పద్ధతుల్లో కూరగాయల సాగును నేర్చుకుని, మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంది. ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ, వారి ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తోంది.వివిధ ప్రాంతాల ఉద్యాన, వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ కళాశాలల విద్యార్థులకు ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు. ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు, ఇజ్రాయెల్ నిపుణులు కూడా శిక్షణలో పాల్గొంటున్నారు. క్షేత్రస్థాయిలోనూ అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటివరకు 45కు పైగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, 2600 మందికి పైగా శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం వంగ, టమాట నార్లకు అంటు కడుతున్నారు.వంగ నారుకు రూ.9 చెల్లించాల్సి ఉంటుంది. టమాట నారు కావాలంటే ఒక్కో మొక్కకు రూ.7.50 చెల్లించాలి. సాధారణ పద్ధతుల్లో పెంచిన టమాట, బీర, కాకర నారు ధరలు కూడా అందుబాటులో ఉన్నాయి. టమాట నారు 20 పైసలకు, బీర నారు 50 పైసలకు, కాకర (ప్రగతి) నారు 50 పైసలకు లభిస్తాయి. అయితే కాకరలో పాలీ రకం, వంగ నార్లు ఉచితంగా అందిస్తున్నారు. ఈ కేంద్రం ద్వారా రైతులు, అధికారులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు నేర్చుకుంటున్నారు. తీగజాతి రకాలకు 15 రోజులకు ముందుగా.. టమాట, వంగకైతే 30 రోజుల ముందే రైతులు ఉద్యాన అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. పట్టాపాసు పుస్తకం, ఆధార్ నకళ్లను సమర్పించాలని కుప్పం ఉద్యానశాఖ అధికారులు తెలిపారు. తనకు పదెకరాల పొలం ఉందని.. రెండెకరాలో పందిరి వేసి తీగజాతి రకం పంటలు పండిస్తున్నామని ఓ రైతు తెలిపారు. సీఓఈలో అంటుకట్టిన నార్లను మొదటిసారిగా తానే తీసుకున్నట్లు చెప్పారు. గుమ్మడి, కాకర నార్లను కొనుగోలు చేశా. మంచి దిగుబడులు వచ్చాయని.. సాధారణ సొర, కాకర రకాలనూ సాగు చేస్తున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లాలో రైతులు ఎక్కువగా టమాటాను సాగు చేస్తుంటారు.. వారికి ఈ నారు ఉపయోగంగా ఉంటుందని చెబుతున్నారు. కూరగాయలు సాగుచేసేవారికి కూడా ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెబుతున్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు.

# ఏపీలో వారందరి పింఛన్‌లు కట్.. ఈ రూల్ తెలుసుకోకపోతే ఇబ్బందే, పూర్తి వివరాలివే



అమరావతి :గత ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరిగాయని, ముఖ్యంగా దివ్యాంగుల పింఛన్లలో అవకతవకలున్నాయని కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టింది. అర్హత లేని వారికి నోటీసులు ఇచ్చినా, ప్రభుత్వం మరో అవకాశం కల్పించి వైద్య పరీక్షలు నిర్వహిస్తోంది. 40% కంటే తక్కువ వైకల్యం ఉన్నవారి పింఛన్లు రద్దు చేసి, అనర్హుల్లో 60 ఏళ్లు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేస్తారు. ఈ ప్రక్రియ మూడు నెలలు పట్టనుంది.ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు వచ్చాయి. ఈ మేరకు కూటమి ప్రభుత్వం నకిలీ పింఛన్ల అంశంపై విచారణ చేపట్టింది. నకిలీ పింఛన్లను గుర్తించడానికి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా దివ్యాంగులకు, హెల్త్ కేటగిరిలో ఇచ్చే పింఛన్లలో జరిగిన అక్రమాలను పరిశీలించడానికి ప్రభుత్వం వైద్య బృందాలను నియమించింది. . దివ్యాంగుల వైకల్యం స్థాయిని పరిశీలించి, అర్హత లేని వారికి గత ఆగస్టులో ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. ఈ అర్హత లేని వారికి పింఛను నిలిపివేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. గతంలో నోటీసులు జారీ చేసినా, ప్రభుత్వం వారికి మరో అవకాశం కల్పించింది. వారి వైకల్యంపై పునఃపరిశీలనకు మరో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం తరువాత నిర్ణయించింది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల సంక్షేమ కార్యదర్శులు, డీఆర్డీఏ సిబ్బంది ద్వారా దరఖాస్తుదారులకు సమాచారం అందించారు.పింఛన్ల విషయంలో నోటీసులు అందుకుని అప్పీలు చేసుకున్న వారి అర్హతలను నిర్ధారించడానికి అధికారులు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పింఛన్ల విషయంలో అప్పీలు చేసుకున్న వారి అర్హతలను అధికారులు ఇప్పుడు వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించనున్నారు. సదరం ధ్రువపత్రాలను పరిశీలించడంతో పాటు, వైకల్య శాతాన్ని కూడా నిశితంగా తనిఖీ చేస్తారు. ఈ పూర్తి వివరాలను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)కు, ప్రభుత్వానికి పంపించనున్నారు. వైద్య పరీక్షల్లో 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్నట్లు తేలితే, వారి పింఛన్లను రద్దు చేస్తారు. . అనర్హుల్లో 60 ఏళ్లు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్లను మంజూరు చేస్తారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన వారికే పింఛన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఒకవేళ ఈ పరీక్షలకు హాజరుకాకపోతే పింఛన్ కట్ చేస్తారు.. ఈ రూల్ గురించి తెలుసుకోండి.రాష్ట్రంలో పింఛనుదారులకు వైద్య పరీక్షలు బుధ, గురు, శుక్రవారాల్లో జరుగుతాయి. ప్రతి కేంద్రంలో రోజుకు 100 నుంచి 130 మందిని పరీక్షిస్తారు. గతంలో పరీక్షలు చేయించుకున్న చోట కాకుండా, వేరే ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకునేలా 'జంబ్లింగ్' పద్ధతిలో కేటాయింపులు చేశారు.పింఛనుదారులకు ఏ రోజు ఏ ఆసుపత్రికి వెళ్లాలో సమాచారం అందిస్తున్నారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో మొదటి విడత పరీక్షలు జరిగాయి. కొన్ని జిల్లాల్లో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగాల్సిన పరీక్షలు వాయిదా పడ్డాయి. అయితే దీపావళి పండుగ తర్వాత ఈ నెల 22, 23, 24, 29, 30, 31 తేదీల్లో నిర్వహించనున్నారు. ఇలా ప్రతి వారం మూడు రోజులు పరీక్షలు కొనసాగుతాయి. వైకల్యాన్ని నిర్ధారించడానికి ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలన్నీ పూర్తయ్యేసరికి సుమారు మూడు నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# Bangalore Business Corridor Revamped: Commercial Plots Along PRR-1 to Feature Malls, IT Parks, and Petrol Pump



The Karnataka government has unveiled a revised plan for the ambitious Peripheral Ring Road (PRR-1), also known as the Bangalore Business Corridor, with a new design and an innovative model to fund the project.The updated plan reduces the road width from the previously proposed 100 meters to 65 meters, allowing space for metro rail integration and commercial developments along the corridor.According to the Bangalore Development Authority (BDA), the 73-kilometer corridor will feature an 8-lane main road, 9-meter-wide service roads on both sides, pedestrian footpaths, and 5 meters reserved for a future metro or elevated rail system. The remaining 35 meters of the corridor will be used for commercial purposes, including malls, restaurants, petrol pumps, and IT parks. These commercial sites will be auctioned, with the revenue intended to help repay the project's loan.The total estimated cost of the PRR-1 project is Rs. 22,600 crore, of which Rs. 15,600 crore has been allocated for land acquisition and Rs. 7,000 crore for road construction. The funding will come from HUDCO loans, commercial plot auctions, toll collection, improvement charges, and cess on property registration.The government has also announced four compensation options for farmers affected by land acquisition: cash compensation, Transferable Development Rights (TDR), Floor Area Ratio (FAR), and the option to receive developed residential or commercial plots. Farmers who requested 9,583 sq ft per acre in a 60:40 residential-commercial ratio will now receive 8,385 sq ft per acre in a 65:35 ratio as compensation.The revised PRR-1 design aims to balance infrastructure development with commercial growth, ensuring that Bengaluru's growing traffic demands are met while generating revenue to fund the project.

# 82-Year-Old Woman Conquers India's Highest Bungee Jump in Rishikesh: A Viral Sensation

An 82-year-old woman has become an internet sensation after she successfully completed India's highest bungee jump in Shivpuri, Rishikesh. Her daring feat, filled with enthusiasm and courage, has inspired countless viewers across social media platforms.The video, originally posted by Instagram page @globesomeindia, features the elderly woman dancing joyfully and preparing for the jump with infectious excitement. The caption read, "82 Years Old Bungee Jumping. India's Highest Bungee Jumping, Shivpuri, Rishikesh."With remarkable confidence and a smile on her face, she takes the plunge from the platform, a moment that left both onlookers and online viewers in awe. The video, shared on October 19, 2025, quickly spread across social media, amassing over 20 lakh views and sparking a wave of admiration and praise.Soon after the video went viral, users flooded the comments section with heartfelt messages. Many praised her for proving that "age is just a number" and lauded her unstoppable spirit. One user wrote, "Even though she didn't bother to look at the camera, she was in her own world, enjoying that is what we should look for."Others expressed how her boldness and energy served as an inspiration for people of all generations. Several comments highlighted how rare it is to see someone embrace such an extreme adventure at her age with such confidence and joy.The 82-year-old woman's fearless act has become a powerful reminder that courage knows no age limits. Her leap from India's tallest bungee platform not only captivated hearts online but also challenged stereotypes surrounding aging and physical limitations.Her story continues to inspire many to live life with enthusiasm, regardless of age, proving once again that the thrill of adventure truly belongs to the young at heart.

# Telangana Suspect in Constable Killing Shot Dead During Hospital Encounter in Nizamabad

Sheikh Riyaz, accused of murdering constable Amar Empalli Pramod Kumar, was killed by police on October 20, 2025. The incident occurred at Nizamabad Government Hospital when Riyaz allegedly attempted to seize a weapon and fire at officers. He had been taken into custody the previous day for his involvement in the murder of the 42-year-old constable.Riyaz's arrest followed a manhunt ordered by Director General of Police B. Shivadhar Reddy after Pramod was fatally stabbed while escorting Riyaz to a police station on October 18, 2025. Special teams were deployed to locate Riyaz, who had been on the run since the incident.While receiving treatment at the hospital on October 20, 2025, Riyaz allegedly tried to attack police officers again. During this altercation, he managed to grab a weapon from one officer and attempted to shoot. In response, police opened fire, resulting in Riyaz's death during the confrontation.The Nizamabad police reported that prior to his arrest, Riyaz attacked Asif near Sarangapur under Nizamabad Town 6 Police Station limits on October 19, 2025. Asif was assisting police in capturing Riyaz and sustained severe injuries during their struggle. Both men were hospitalized for treatment before Riyaz was detained.DGP Shivadhar Reddy confirmed that Riyaz died during the police action and reiterated Telangana Police's commitment to maintaining law and order while targeting hardened criminals. "The Telangana Police Department pays tribute to the martyred constable, Amar Empalli Pramod Kumar, who was brutally murdered by the criminal Sheikh Riyaz. On behalf of the department, I extend my tribute to those who lost their lives in the line of duty," said DGP Shivadhar Reddy.The DGP announced an ex gratia payment of ?1 crore for Pramod's family. Additionally, they will receive his last paid salary until retirement, a government job for one family member, and a 300-yard housing plot under GO 155. Further financial support includes ?16 lakh from the Police Security Welfare fund and ?8 lakh from the Police Welfare fund.




# Bengaluru-Hosur Metro Stalled As Power System Incompatibility Stalls Interstate Connectivity Plans

The proposed metro connection between Bengaluru and Hosur has run into a major obstacle. Officials from the Bangalore Metro Rail Corporation Limited (BMRCL) say that the line is technically unfeasible because the two networks operate on different power systems.While the idea of a cross-state metro link was welcomed for improving connectivity and industrial growth in Hosur, the technical reality is challenging. Namma Metro trains run on a 750 V DC third rail, while the proposed Hosur corridor would use a 25 kV AC overhead system. This difference makes it impossible to operate a seamless service between the two cities.Bengaluru-Hosur Metro Stalled As Power System Incompa tibility Stalls Interstate Connectivity PlansA BMRCL spokesperson said,"We explored the options thoroughly, but a continuous metro from Bengaluru to Hosur cannot be built with the current technology. The state government has been informed of our findings."



Phase 4 Expansions: Bengaluru Metro Moves Forward

Despite the interstate setback, Bengaluru's metro network is growing rapidly. Phase 4 projects aim to improve connectivity across the city and its suburbs. Key upcoming expansions include:Bommasandra-Attibele Line: 11 km, 7-8 stations Green Line Extension: Madavara to Tumakuru, 59.6 km, 25 stations Southern Green Line: Silk Institute to Harohalli, 24 km, 18 stationsPurple Line Extension: Challaghatta to Bidadi, 15 km, 13 stationsFeasibility reports for these corridors have been completed, and final approvals are expected soon.Namma Metro Pink Line Opening Date: Full List of Stations and Major Interchange Connectivity Across BengaluruNamma Metro Pink Line Opening Date: Full List of Stations and Major Interchange Connectivity Across BengaluruBengaluru's Metro Master Plan Reaches 470 kmBMRCL is also planning new corridors and extensions to take Namma Metro to 467 km, almost on par with Delhi's network. Proposed expansions include:Blue Line: Doddajala to Devanahalli, 10 kmPurple Line: KR Puram to Hoskote, 16.3 kmSilver Line: Kadabagere to Tavarekere village, 6 kmNew Line: 68 km from Kalena Agrahara to Kadugodi Tree Park via key suburbs These large-scale projects aim to provide a comprehensive transit solution, while reducing traffic congestion while connecting Bengaluru's growing suburbs.A BMRCL official commented,"By planning large, integrated corridors, we can avoid fragmented development and create a metro network that truly meets the city's needs."The Bengaluru-Hosur metro is unlikely in the near future due to technical limitations.Phase 4 expansions will add 211 km to Namma Metro, improving local connectivity.Bengaluru will soon have a 470 km integrated metro network, easing traffic and boosting commuting efficiency.

# Indians Must Cut Down On "Overaction" In US?

The kind of confetti and overtly celebratory activities done by the Indian community in the United States has been leading to discussions in the recent past. Now, amidst the crackdown activities that are being taken up by the U.S. government, there's the need for Indian population to be very vary of the situation.Prasad Thotakura, a respected Telugu community leader from Dallas, Texas, has urged all Telugu non-resident Indians to act responsibly and follow the laws of the countries they live in.He said NRIs represent India and the Telugu community, so their behavior abroad must reflect respect and discipline. Prasad emphasized showing proper respect to both the Indian and US national flags and singing the national anthems in the correct order with dignity.He



expressed concern over certain incidents where Telugu NRIs behaved carelessly during cultural events, movie premieres, and public celebrations. Activities like blocking roads during Ganesh processions, shouting loudly in theaters, or breaking coconuts near movie posters can create chaos and disturb others. Such acts not only damage the image of Indians but can also attract police attention and legal trouble.It was advised that religious and cultural celebrations should take place in temples or designated venues, not on public roads or in residential areas.He also reminded that in the United States, some people legally carry weapons, so unnecessary conflicts or disorderly conduct could lead to serious and unpredictable consequences.

# ICE Crackdown: Beware Indian Students In US!




The Donald Trump administration in the United States has started to come down heavily against the immigration population in the country. This crackdown is now extending to the Indian student population in the U.S.U.S. Immigration and Customs Enforcement (ICE) recently conducted surprise visits to several employer locations in Northern Virginia to verify legal compliance when hiring foreign students under the F-1 visa and Optional Practical Training (OPT) programs.The agency's Homeland Security Investigations teams discovered several cases of possible fraud and non-compliance. Some companies were found to be operating from residential addresses while claiming to employ dozens of foreign students. Others lacked legitimate worksites or supervisors who understood the rules governing student employment.ICE officials stated that these inspections aim to protect the integrity of the U.S. immigration system and ensure that both employers and students follow the law.The OPT program allows international students to gain hands-on work experience in their field of study, but misuse can lead to serious immigration and security concerns.Employers are advised to maintain accurate records, verify student work authorization, and provide genuine, related employment opportunities. Students are urged to confirm that their employer is legitimate and that the job matches their field of study.ICE emphasized that fraudulent use of the program not only exploits students but also risks penalties, debarment, or criminal charges for violators. The agency signaled that similar audits may expand nationwide.

# For 1st time, Jagan shares Diwali visuals!

Former Andhra Pradesh chief minister YS Jagan arrived back in India today after having completed his foreign trip to London. He arrived at his residence in Bengaluru today after completing a brief trip to London along with his family members. Now, YS Jagan Mohan Reddy and his wife Bharathi celebrated Diwali with joy and warmth at their residence in Bengaluru. The couple marked the festival of lights in a traditional and homely manner, surrounded by family members and close friends. Their residence was beautifully decorated with colorful lamps and vibrant lights, creating a festive and serene atmosphere.Jagan and Bharathi appeared in traditional attire, radiating happiness and grace. Photos and videos from the celebration reflected the couple's cheerful mood as they exchanged greetings and shared festive moments with their loved ones.The simplicity and elegance of the celebration impressed everyone, highlighting the family's close bond and festive spirit. Amid the celebrations, Jagan Mohan Reddy extended Diwali wishes to all, praying for peace, prosperity, and happiness for everyone.The



warm and heartfelt gathering stood as a reminder of togetherness and positivity, making this Diwali a memorable occasion for the family and their well-wishers.

# Good News for Students: USCIS Clarifies $100,000 H-1B Visa Fee Rules

The United States Citizenship and Immigration Services (USCIS) has released new guidance about the $100,000 H-1B visa fee, clearing up all confusion. This announcement has come as a huge relief for international students who are already studying in the US. Many students were worried they would have to pay a massive fee to change their visa status after graduation. However, USCIS has confirmed that this rule mainly applies to applicants outside the United States, not to students already in the country.The presidential proclamation, issued on September 19, 2025, introduced a $100,000 fee for certain H-1B visa petitions. This created confusion among employers and students alike. USCIS later clarified that the new fee will apply only to new petitions filed after September 21, 2025, for individuals outside the US who do not currently hold a valid H-1B visa.This means anyone applying for the first time from another country must pay this fee. However, students who are already inside the US on a valid visa such as an F-1 student visa and want to change their status to an H-1B visa are exempt from paying the $100,000.




Why This Is Beneficial to Students

This clarification is especially good news for students who are studying in the US and plan to work there after completing their education.Financial relief: Many international students spend thousands of dollars on tuition fees, accommodation, and living expenses. Avoiding an extra $100,000 fee is a huge financial advantage.Encouragement for career growth: Students can now confidently apply for jobs and change their visa status to H-1B without worrying about additional financial pressure.Smooth transition from study to work: Since the new rule does not affect those already in the US, students can smoothly move from an F-1 student visa to an H-1B work visa without facing new charges.

Why This Is Not a New Rule?

Many people believed this $100,000 fee rule was newly created, but in reality, it is not new. It had already been mentioned earlier in the presidential proclamation, but several people misunderstood its scope. Hence few took the issue to court for clarification.After reviewing the case, USCIS made it clear that the rule always applied only to applicants outside the United States. Those inside the country were never supposed to pay the fee, but this detail was not clearly understood by everyone at first. Now, the confusion has been officially cleared up.


Who Still Has to Pay the Fee?

The USCIS stated that the $100,000 payment must be made only by:Employers filing new H-1B petitions after September 21, 2025, for workers outside the US.Applicants who do not have a valid H-1B visa and are applying for the first time.However, current H-1B holders or students changing their visa status within the US do not need to pay this fee.

Rare Exceptions:

Exceptions to the $100,000 fee are very rare. Only the Secretary of Homeland Security can approve them in special cases, such as when a worker's role is vital for national interest and no American is available for that job.







# డకౌట్ అయినా దద్దరిల్లిన ఎయిర్‌పోర్ట్!



ఆస్ట్రేలియా పర్యటనను ఓటమితో ప్రారంభించిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. అడిలైడ్ వేదికగా గురువారం జరిగే రెండో వన్డేలో ఆతిథ్య ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఆసీస్ డక్ వర్త్ లూయిస్ పద్ధతిన 7 వికెట్ల తేడాతో గెలిచి 1-0తో ఆధిక్యంలో నిలిచింది.రోహిత్ శర్మ(8), విరాట్ కోహ్లీ(0), శుభ్‌మన్ గిల్(10), శ్రేయస్ అయ్యర్ (11)వైఫల్యంతో పాటు వర్షం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. సుదీర్ఘ విరామం తర్వాత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ డకౌట్ కాగా.. రోహిత్ శర్మ 8 పరుగులే చేశాడు. అడిలైడ్ వేదికగా జరిగే రెండో వన్డేలో భారత్ గెలిస్తేనే ఈ సిరీస్ అవకాశాలు సజీవంగా ఉండనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఓడితే మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ ఆసీస్ కైవసం అవుతుంది. ఈ క్రమంలోనే అడిలైడ్ వన్డే గెలవాలనే కసితో టీమిండియా ఉంది.ఈ మ్యాచ్ కోసం సోమవారమే టీమిండియా పెర్త్ నుంచి అడిలైడ్ బయలుదేరింది. సోమవారం దీపావళి కావడంతో భారత అభిమానులు ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున అడిలైడ్ విమానాశ్రయం చేరుకొని భారత ఆటగాళ్లకు స్వాగతం పలికారు. దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ బ్యానర్లు ప్రదర్శించారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ నామస్మరణతో అడిలైడ్ స్టేడియం దద్దరిల్లింది.తొలి వన్డేలో దారుణంగా విఫలమైనా.. రోహిత్, కోహ్లీల క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. వారిపై అభిమానులు తమ ప్రేమను చూపించారు. ముఖ్యంగా కోహ్లీ డకౌట్ అయినా ఏ మాత్రం నిరాశ చెందలేదు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆసీస్ గడ్డపై మెరుగైన గణంకాలు ఉన్న విరాట్ కోహ్లీ తొలిసారి డకౌటయ్యాడు. వన్డేల్లో 13 ఏళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై కోహ్లీ డకౌటయ్యాడు. రెండో వన్డేలో టీమిండియా విజయం సాధించాలంటే ఈ ఇద్దరూ ఆటగాళ్లు చెలరేగడం కీలకం.రెండో వన్డేలో టీమిండియా తమ కాంబినేషన్‌లో స్వల్ప మార్పు చేసే అవకాశం ఉంది. తొలి వన్డేకు దూరంగా ఉంచిన రిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను బరిలోకి దించే ఛాన్స్ ఉంది. అతను జట్టులోకి వస్తే వాషింగ్టన్ సుందర్‌పై వేటు పడనుంది.

# విరాట్ 'జీరో' వెనుక స్టార్క్ మాస్టర్ ప్లాన్!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 అనంతరం టీమిండియాలోకి తిరిగి అడుగుపెట్టిన విరాట్ కోహ్లీకి ఈ పునరాగమనం ఏ మాత్రం సంతృప్తిని ఇవ్వలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో టీమిండియా డీఎల్ఎస్ పద్ధతిలో 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో అందరూ ఉత్సాహంగా ఎదురుచూసిన విరాట్ కోహ్లీ ప్రదర్శన పూర్తిగా నిరాశపరిచింది. కేవలం 8 బంతులు మాత్రమే ఎదుర్కొన్న విరాట్ కోహ్లీ ఖాతా కూడా తెరవకుండానే.. మిచెల్ స్టార్క్ బౌలింగ్ లో ఆఫ్ స్టంప్‌కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడబోయి బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో కూపర్ కోనోలీకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.భారత జట్టు మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ విరాట్ కోహ్లీ ఔటైన తీరును విశ్లేషిస్తూ.. ఈ మ్యాచ్‌లో స్టార్క్ కోహ్లీ కంటే ఒక అడుగు ముందుండి ఆలోచించాడని అభిప్రాయపడ్డారు. స్టార్క్ తన సాధారణ శైలికి భిన్నంగా వ్యూహాత్మకంగా బౌలింగ్ చేశాడని అభిషేక్ నాయర్ వివరించారు. స్టార్క్ సాధారణంగా ఫుల్లర్ లెంగ్త్‌లో, వేగవంతమైన బంతులు వేయడానికి ప్రసిద్ధి చెందగా.. ఈసారి మాత్రం పిచ్‌ను తాకుతూ బంతిని కోహ్లీకి దూరంగా వెళ్లేలా వేశాడు. "ఇది విరాట్‌పై స్పష్టమైన ప్రణాళిక. అతను ప్రసిద్ధి చెందిన ఫుల్, వేగవంతమైన బంతులు వేయలేదు. బంతిని పిచ్‌పై కొట్టి, బ్యాటర్‌కు దూరంగా వెళ్లేలా చేశాడు. వేగం, యాంగిల్‌లో వైవిధ్యం చూపడం ముఖ్యం" అని అభిషేక్ నాయర్ వెల్లడించారు.ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో ఆఫ్ స్టంప్‌కు వెలుపల వెళ్లే బంతులపై విరాట్ కోహ్లీ బలహీనత మరోసారి స్పష్టంగా బయటపడింది. గతంలో ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆడినప్పుడు కూడా కోహ్లీ ఇదే తరహాలో పదేపదే ఔటయ్యాడు. అభిషేక్ నాయర్ ఈ లోపాన్ని ఎత్తిచూపుతూ.. కోహ్లీ తన వీడియోలు చూసుకుని త్వరలో మెరుగుపరుచుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశారు. "బహుశా బ్యాక్‌ఫుట్‌పై ఉండి ఆడటం లేదా బంతిని ఆలస్యంగా థర్డ్ మ్యాన్ దిశగా ఆడటం అతనికి సరైనదిగా ఉంటుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సమయంలో కోహ్లీ దీనిపై పని చేయడం మనం చూశాం. కోహ్లీ అద్భుతమైన పునరాగమనం చేస్తాడని నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను" అని ఆయన తేల్చి చెప్పారు.ప్రస్తుతం వన్డే కెరీర్‌పై కొంత అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో విరాట్ కోహ్లీ మిగిలిన మ్యాచ్‌లలో భారీ ఇన్నింగ్స్‌లు ఆడి తన ఫామ్‌ను, విశ్వాసాన్ని తిరిగి పొందడం చాలా అవసరం. పెర్త్ వన్డేలో రోహిత్ శర్మ (8 పరుగులు) కూడా విఫలమయ్యాడు. భారత్-ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో రెండో మ్యాచ్ అక్టోబర్ 23 (గురువారం) నాడు అడిలైడ్ ఓవల్‌లో జరగనుంది. ఈ కీలక మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీ కూడా తమ సత్తా చాటి, జట్టు విజయంలో భాగస్వామ్యులై, అభిమానుల ఆశలను నిలబెట్టాలని క్రీడాభిమానులు కోరుకుంటున్నారు.

# అమ్మాయిల తరపున వకాల్తా పుచ్చుకున్న రష్మిక..!



నేషనల్ క్రష్ రష్మిక మందన్న 'థామా' సినిమాతో నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆయుష్మాన్ ఖురాన హీరోగా నటించిన ఈ హార్రర్ థ్రిల్లర్ మూవీపై అంచనాలు పెరిగే విధంగా రష్మిక మందన్న గత రెండు వారాలుగా ప్రచారం చేసిన విషయం తెల్సిందే. ఇదే సమయంలో రష్మిక తన రాబోయే సినిమాల గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. కానీ థామా సినిమా ప్రమోషన్ సమయంలో అయినా రష్మిక తన వివాహ నిశ్చితార్థం గురించి ఓపెన్ అవుతుందని అంతా భావించారు. కానీ రష్మిక ఆ ప్రశ్నలు రాకుండానే చాలా జాగ్రత్త పడింది. మీడియా సమావేశంలో ఆ విషయాల గురించి ప్రస్తావించిన సమయంలో మౌనంగా నవ్వుతూ ఉండి పోయింది. దాంతో రష్మిక మందన్న, విజయ్ దేవరకొండల యొక్క వివాహ నిశ్చితార్థం గురించి ఇంకా క్లారిటీ రాలేదు అని అభిమానులతో పాటు అంతా ఆవేదన వ్యక్తం చేస్తూనే ఉన్న విషయం తెల్సిందే.తాజాగా రష్మిక మందన్న ఒక చిట్ చాట్‌లో ప్రేమ విఫలం, ఆ సమయంలో ఇద్దరూ పడే బాధ గురించి మాట్లాడింది. చాలా మంది లవ్ బ్రేకప్ సమయంలో ఎక్కువగా అబ్బాయిలు బాధ పడుతారు, వారే చాలా కాలం పాటు అందులో నుంచి బయటకు రాలేక పోతారు, ఆత్మహత్యలు చేసుకుంటారు, దారుణాలకు వడిగడుతారు అంటూ ప్రచారం ఉంది. పలు సర్వేల్లోనూ అదే విషయం వెల్లడి అయింది. కానీ రష్మిక మాత్రం అందుకు విరుద్ధంగా చెప్పుకొచ్చింది. ప్రేమ విఫలం అయిన సమయంలో అబ్బాయిలు మాత్రమే బాధ పడుతారు అంటూ ఉన్న ప్రచారంను ఆమె కొట్టి పారేసింది. అబ్బాయిలు ఎక్కువగా బాధ పడుతారు అంటే తాను ఒప్పుకోను అంది. అబ్బాయిలకు ఏమాత్రం తగ్గకుండా, వారి రిలేషన్‌షిప్ విషయంలో అమ్మాయిలు కూడా చాలా సీరియస్‌గా ఉంటారని రష్మిక మందన్న తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది.ఇంకా రష్మిక మందన్న మాట్లాడుతూ... అమ్మాయిలు బాధను వ్యక్తపరిచేందుకు మార్గాలు లేవు అన్నట్లుగా చెప్పుకొచ్చింది. అబ్బాయిలు ప్రేమ విఫలం అయిందంటే గడ్డాలు పెంచుకోవడం, మందు తాగడం చేస్తారు. కానీ అమ్మాయిలు అలా చేయలేరు. పెంచుకోవడానికి గడ్డం ఉండదు, అలాగే మందు తాగి తమ ప్రేమ విఫలం గురించి బయట పడరు అంది. అమ్మాయిలకు తమ ఆవేదన వ్యక్తం చేసుకునేందుకు ఎక్కువ మార్గాలు లేకపోవడం వల్లే అబ్బాయిలకు ఈ విషయంలో ఎక్కువగా సానుభూతి లభిస్తుంది అంటూ రష్మిక మందన్న ఈ విషయంలో అమ్మాయిల తరపున వకాల్తా పుచ్చుకుని మాట్లాడింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో రష్మిక చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ఆమెకు మద్దతుగా అమ్మాయిలు స్పందిస్తూ ఉంటే, కొందరు అబ్బాయిలు మాత్రం రష్మిక అభిప్రాయం ను వ్యతిరేకిస్తున్నారు.నేడు థామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రష్మిక ఇదే ఏడాది ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. నవంబర్ 7న విడుదల కాబోతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలో విభిన్నమైన కథాంశంను చూపించబోతున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. అంతే కాకుండా ఆకట్టుకునే రష్మిక లుక్ సైతం సినిమా పై ఆసక్తిని పెంచింది. అందుకే ది గర్ల్ ఫ్రెండ్ సినిమా షూటింగ్ ఎప్పుడు పూర్తి అవుతుంది, ఎప్పుడు విడుదల అవుతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాదిలోనే ఈ సినిమా గురించి ప్రచారం జరిగింది. కానీ ఆ సమయంలో విడుదల కాలేదు. ఇప్పుడు విడుదలకు ముస్తాబు అవుతుంది. మరో వైపు రష్మిక చేతిలో ప్రస్తుతం ఉన్న సినిమాలను పూర్తి చేసిన తర్వాత విజయ్ దేవరకొండతో వివాహం ఉంటుందనే వార్తలు వస్తున్నాయి.

# శర్వానంద్.. ఆ రెండూ క్లిక్ అయితే సెట్టు!



టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ గురించి అందరికీ తెలిసిందే. ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆయన.. ఫ్యామిలీ హీరోగా ఫేమ్ సొంతం చేసుకున్నారు. ఇప్పటికే వివిధ సినిమాల్లో నటించి ఆడియన్స్ ను మెప్పించారు. బాక్సాఫీస్ వద్ద పలు చిత్రాలతో మంచి హిట్స్ అందుకుని సత్తా కూడా చాటారు.కానీ కొంత కాలంగా సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. విభిన్నమైన కథలు ఎంచుకుంటున్నా శర్వానంద్ కు కెరీర్ పరంగా మాత్రం కలిసి రావడం లేదు. అయితే ఇప్పుడు గట్టి కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు శర్వా. తన అప్ కమింగ్ చిత్రాలతో హిట్స్ అందుకోవాలని చూస్తున్నారు. అవే బైకర్, నారీ నారీ నడుమ మురారి.నారీ నారీ నడుమ మురారి మూవీతో వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు శర్వానంద్. సామజవరగమన ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను.. ఏకే ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. శర్వా సరసన సంయుక్త, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటిస్తున్నారు.కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రానున్న ఆ మూవీతో హిట్ అందుకోవాలని పట్టుదలతో శర్వానంద్ ఉన్నారు. ఇప్పటికే సంక్రాంతి సీజన్ లో గతంలో శతమానం భవతి మూవీతో సూపర్ హిట్ సొంతం చేసుకున్నారు. వచ్చే ఏడాది కాంపిటీషన్ గట్టిగా ఉన్నా కూడా ఆ సీన్ ను నారీ నారీ నడుమ మురారి సినిమాతో రిపీట్ చేయాలని చూస్తున్నారు.అదే సమయంలో బైకర్ మూవీ షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. యూత్ ఫుల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఆ సినిమాకు అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ పై వంశీ ప్రమోద్ నిర్మిస్తున్న ఆ మూవీలో మాళవిక నాయర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. శర్వానంద్ నెవ్వర్ బిఫోర్ అనేలా కనిపించనున్నారు. బైక్ రేసర్ గా సందడి చేయనున్నారు.ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ ద్వారా అందరికీ క్లారిటీ వచ్చేసింది. ముఖ్యంగా బైకర్ మూవీ కోసం యూత్‌కు కనెక్ట్ అయ్యే జానర్ ను శర్వా ఎంచుకున్నట్లు కనిపిస్తున్నారు. ఏదేమైనా వరుసగా వచ్చే ఏడాది రెండు సినిమాలతో హిట్స్ అందుకుంటే.. మళ్లీ ఆయన కెరీర్ గాడిలో పడుతుందని చెప్పాలి. మార్కెట్ తో పాటు అన్నీ సెట్ అయిపోతాయి. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

# శ్రీలీల లేడీ ఓరియేంటెడ్ అతడితోనా?

తెలుగు అమ్మాయి శ్రీలీల రూటు మార్చిందా? భవిష్యత్ కెరీర్ ని పక్కాగా ప్లాన్ చేసుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది.



నిన్న మొన్నటి వరకూ తెలుగు సినిమాలతో బిజీగా ఉన్న అమ్మడు ఒక్కసారిగా వాటిని పక్కన బెట్టిన వైనం తెలిసిందే. టాలీవుడ్ కంటే పరభాషలకే అమ్మడు పెద్ద పీట వేసింది. ఈ క్రమంలోనే బాలీవుడ్ కి వెళ్లింది. టాలీవుడ్ లో అగ్ర హీరోలతో అవకాశాల కన్నా బాలీవుడ్ లో కుర్ర హీరోలు ఉత్తమం అనుకుని ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే అక్కడ రెండు..మూడు సినిమాలు కమిట్ అయిన సంగతి తెలిసిందే.అలాగే కన్నడ, తమిళ చిత్ర దర్శక, నిర్మాతలకు సొగసరి రెగ్యులర్ గా టచ్ లో ఉంటుంది. తెలుగు దర్శక, నిర్మాతలు తనకు టచ్ లో ఉన్నా? శ్రీలీల మాత్రం ఇతర భాషలకు టచ్ లో ఉండటం ఇంట్రెస్టింగ్. ఇటీవలే ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తున్నట్లు కూడా ప్రకటించింది. కానీ వాస్తవానికి శ్రీలీలకు ఇంకా సోలోగా సత్తా చాటే స్టామినా లేదు. హీరోయిన్ గా ఇప్పుడిప్పుడే ఎదుగుతోంది. ఇంకా స్టార్ హీరోయిన్ల జాబితాలో చేరలేదు. అయినా సరే ఆ ఇమేజ్ తో సంబంధం లేకుండా లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు ఒకే చెప్పింది? అంటే శ్రీలీల ఆలోచనలు ఎలా ఉన్నాయి? అన్నది అద్దం పడుతుంది.తనకు తానుగా స్వయంగా ఎదిగే ఆలోచన తనలో కనిపిస్తోంది. కేవలం స్టార్ హీరోల సరసన నటిస్తే వచ్చే ఇమేజ్ తో పని లేకుండా తనకు తానుగా సోలోగా ఎదగాలి అన్న తపన అమ్మడిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఉమెన్ సెంట్రి క్ చిత్రాన్ని లాక్ చేసింది. అయితే ఈ సినిమాకు దర్శకుడు ఎవరు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో ఆ బాధ్యతలు తమిళ డైరెక్టర్ మిలింద్ రాజ్ తీసుకున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో ఇతడు %-%కాదల్ టూ కల్యాణం, అవల్%-, -%నెట్రికన్%- ,-% ది విలేజ్%-% లాంటి చిత్రాలు డైరెక్ట్ చేసాడు. డైరెక్టర్ గా ఈ సినిమాలకు అతడికి మంచి పేరు తీసుకొచ్చాయి.అందులో %-%ది విలేజ్ %-%అన్నది హారర్ చిత్రం. మంచి విజయం సాధించింది. మిగతా మూడు వేర్వేరు జానర్ చిత్రాలు. వాటి రిలీజ్ తర్వాత డైరెక్టర్ గా మాత్రం మిలింద్ బిజీ కాలేదు. పదేళ్ల కెరీర్ లో నాలుగు సినిమాలకే పరిమిత మయ్యారు. అలాంటి డైరెక్టర్ని శ్రీలీల తెరపైకి తీసుకు రావడం విశేషం. ఈ నేపథ్యంలో మిలింద్- శ్రీలీల కాంబినేషన్ లో వచ్చేది హారర్ థ్రిల్లర్ చిత్రమా? లేక మరో జానరా? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ప్రాజెక్ట్ డిస్కషన్ స్టేజ్ లో ఉందని మాత్రమే శ్రీలీల తెలిపింది. డైరెక్టర్ ఎవరు? అన్నది కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీనిపై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM